అయ్యప్ప స్వామి దివ్య మహా పడిపూజ కార్యక్రమానికి భక్తులు తరలి రావాలి

– గురుస్వామి భాస్కరుని రఘునాధ రాజు

యాదాద్రి భువనగిరి / మోటకొండూర్ : డిసెంబర్ వుదయం ప్రతినిధి : హర హర పుత్ర అయ్యప్ప స్వామి దివ్య పడిపూజ ఈ నెల 4 న అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మోటకొండూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు, పూజ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలని అయ్యప్ప సేవా సమితి గురుస్వామి భాస్కరుని రఘునాధ రాజు తెలిపారు. పూజ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, వై ఎస్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ యెల్లంల సంజీవరెడ్డి, ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్, మోటకొండూర్ మాజీ సర్పంచ్ వడ్డబోయిన శ్రీలత, శ్రీ లోగిల్లు సి ఈ ఓ వంటేరు సురేష్ రెడ్డి, సూదగాని ఫౌండేషన్ చైర్మన్ సూదగాని హరిశంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సిరబోయిన మల్లేష్ యాదవ్ తదితరులు హాజరౌతున్నట్లు తెలిపారు. అయ్యప్ప స్వామి నూతన విగ్రహం, ఊరేగింపు, ఎదుర్కోలు, పంబా అరట్టు సాయంత్రం అయ్యప్ప స్వామి మహా దివ్య పడిపూజ కార్యక్రమానికి అయ్యప్పస్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

బోహ్రింగర్ ఇంగెల్ హీమ్ వారు భారత్ లో నెక్స్ట్ జనరేషన్ పౌల్ట్రీ వ్యాక్సిన్ ను లాంచ్ చేసినారు.

వ్యాక్సిన్ ఇంజనీరింగ్లో ఒక పెద్ద పురోగతి, విషపూరిత మారెక్ వ్యాధి నుండి రక్షించడానికి 18 నుండి 19 రోజుల పిండం కోడి గుడ్లు ఒక రోజు వయస్సు గల కోళ్లకు ఇన్-ఓవో వ్యాక్సినేషన్ కోసం సిఫార్సు చేయబడింది.

హైదరాబాద్ , : మారెక్ వ్యాధి వ్యాక్సిన్లలో తాజా పురోగతిని భారతదేశంలో ప్రారంభించినట్లు బోహ్రింగర్ ఇంగెల్ హీమ్ వారు ప్రకటించారు. ఈ నెక్స్ట్ జనరేషన్ వ్యాక్సిన్ కొత్త రకమైన నియంత్రిత అటెన్యుయేషన్ ప్రక్రియ ద్వారా మెరుగైన రక్షణను అందిస్తుంది, రక్షణమరియు సమర్థత మధ్య సరైన సమానత్వాన్ని అందిస్తుంది. చాలా రకాల వ్యాక్సినేషన్ ఎంపికలు ఉన్నప్పటికీ వ్యాప్తి కొనసాగుతుండటంతో మారెక్ వ్యాధి భారతీయ పౌల్ట్రీలో ఒక ముఖ్యమైన సవాలుగా మారింది. ఈ సమస్యను అద్భుతమైన సెరోటైప్ -1 నిర్మాణ వ్యాక్సిన్ తో పరిష్కారం దొరికింది, ఇది అత్యంత ప్రమాదకరమైన జాతులకు వ్యతిరేకంగా రక్షణ సమర్థత యొక్క మంచి సమతుల్యతను అందిస్తుంది. బోహ్రింగర్ ఇంగెల్ హీమ్ ఇండియా కంట్రీ హెడ్-యానిమల్ హెల్త్ డాక్టర్ వినోద్ గోపాల్ మాట్లాడుతూ. "మారెక్స్ వ్యాధి గణనీయమైన ప్రమాదాన్ని కలిగిస్తుంది, ఫలితంగా పౌల్ట్రీ రైతులకు చాలా ఆర్థిక ప్రభావం ఉంటుంది, ముఖ్యంగా తక్కువ రోగనిరోధక వ్యవస్థ ఉన్న

చిన్న కోళ్లను ప్రభావితం చేస్తుంది. ఇది పౌల్ట్రీ యజమానులకు చౌకైన పరిష్కారాన్ని అందిస్తుంది, భారతదేశంలో మంచి-నాణ్యత పౌల్ట్రీ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్ కోసం తోడ్పడే వారి జీవనోపాధిని రక్షించడంలో సహాయపడుతుంది. రిటైర్డ్ ప్రొఫెసర్, హిసార్లోని లువాస్ వెటర్నరీ పబ్లిక్ హెల్త్ అండ్ ఎపిడెమియాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎన్.కె.మహాజన్ మాట్లాడుతూ "వైరస్ రకాల తీవ్రత పెరుగుతుండటంతో కోళ్ల పెంపకందారులకు మారెక్ వ్యాధి పెను సవాలుగా మారింది. క్లినికల్ సంకేతాలు లేనప్పటికీ, మారెక్స్ వ్యాధి వైరస్ టి లింఫోసైట్లపై దాడి చేసి కోళ్ల రోగనిరోధక శక్తిని గణనీయంగా దెబ్బతీస్తుంది. భారతదేశంలో పౌల్ట్రీ పెంపకం పై ఈ వ్యాధి ప్రభావాన్ని తగ్గించడంలో వైరస్ యొక్క మరింత దూకుడు రూపాల నుండి ముందస్తు రోగనిరోధక శక్తిని మరియు రక్షణను అందించడం చాలా అవసరం అని అభిప్రాయా పడ్డారు.

బోహ్రింగర్ ఇంగెల్ హీమ్ జంతువుల ఆరోగ్యం జంతువులు మానవుల జీవితాలు సంక్లిష్టమైన మార్గాల్లో ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. జంతువులు ఆరోగ్యంగా ఉంటే, మానవులు కూడా ఆరోగ్యంగా ఉంటారని మనకు తెలుసు. ప్రపంచవ్యాప్తంగా, మా 9,700 మంది ఉద్యోగులు సృజనాత్మకత ద్వారా విలువను అందించడానికి అంకితంగా పని చేస్తున్నారు, తద్వారా ఇద్దరి శ్రేయస్సును పెంచుతారు.

బోహ్రింగర్ ఇంగెల్ హీమ్ యానిమల్ హెల్త్ ప్రపంచంలో రెండవ అతిపెద్ద జంతు ఆరోగ్య వ్యాపారం, 2020 లో నికర అమ్మకాలు 4.1 బిలియన్ యూరోలు మరియు దీనికి 150 కి పైగా దేశాలలో ఉనికి ఉన్నది.

ఫెమినా మిస్ ఇండియా వరల్డ్ 2024 నికితా పోర్వాల్ ప్రత్యేక అతిథిగా పాల్గొని సర్వైకల్ క్యాన్సర్ నివారణపై అవగాహన

హైదరాబాద్, డిసెంబర్ 3 : గ్రూపులోని మహిళలకు తప్పనిసరి హెచ్ పి వి వ్యాక్సినేషన్ను ఇవ్వడంలో సహాయపడే ఉత్తమ పద్ధతులను ఏకాభిప్రాయ పత్రం సిఫార్సు చేస్తుంది.భారతదేశంలో హెచ్పివి సంబంధిత వ్యాధుల నివారణ మరియు నిర్వహణలో దాని ముఖ్యమైన పాత్రను హైలైట్ చేస్తూ, హెచ్పివి వ్యాక్సినేషన్ విస్తృతంగా అందుబాటులో ఉండాలని ఎఐసిసి ఆర్సిఒజి సూచిస్తుంది.సర్వైకల్ క్యాన్సర్ ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో హెచ్ పి వి సంక్రమణతో నాల్గవ అత్యంత సాధారణ క్యాన్సర్, ఇది దాదాపు 70% కేసులకు కారణమవుతుందిబీ ఇది 15-44 సంవత్సరాల వయస్సు గల భారతీయ మహిళలను ప్రభావితం చేసే క్యాన్సర్లలో రెండవ స్థానంలో ఉంది., నవంబర్ 22: ఏఐసీసీ ఆర్సీఓజీ ఇటీవల అనుకున్న వయసుల మహిళల్లో తప్పనిసరి హెచ్ పి వి వ్యాక్సినేషన్పై ఉత్తమ చర్యా మార్గదర్శకాలను ఆవిష్కరించింది. ఆర్ సిఒజి వారి ఆల్ ఇండియా కోఆర్డినేటింగ్ కమిటీ హెచ్ పివి వ్యాక్సినేషన్ కు మద్దతు ఇస్తుంది. అర్హత కలిగిన వ్యక్తులందరికీ దాని యాక్సెస్ కోసం సూచిస్తుంది, ఎందుకంటే ఇది భారతదేశంలో హెచ్ పి వి వ్యాధుల నివారణ నియంత్రణ దిశగా కీలకమైన దశను సూచిస్తుంది. ఫెమినా మిస్ ఇండియా వరల్డ్ 2024, నికితా పోర్వాల్ ఇటీవల విలేకరుల సమావేశంలో ఉత్తమ పద్ధతుల మార్గదర్శకాలను ఆవిష్కరించారు గర్భాశయ క్యాన్సర్ నివారణపై మాట్లాడారు. ఈ రిపోర్ట్ ఎంఎస్ డీ ఇండియా ప్రింట్ అండ్ డిస్ట్రిబ్యూషన్ పార్టనర్ గా ఉంది. ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో క్యాన్సర్ కు నాలుగో ప్రధాన కారణం సర్వైకల్ క్యాన్సర్. తాజా రిపోర్ట్ ప్రకారం భారతదేశంలో మొత్తం గర్భాశయ క్యాన్సర్ సంభవంలో మొత్తం తొమ్మిది రకాల హ్యూమన్ పాపిల్లోమావైరస్ (హెచ్ పి వి) రకాలు దాదాపు 98.4% ఉన్నాయి. 15-44 సంవత్సరాల మధ్య వయస్సు గల భారతీయ మహిళలను ప్రభావితం చేసే క్యాన్సర్లలో ఇది రెండవది. భారతదేశంలో, ప్రతి సంవత్సరం సుమారు 123,907 మంది మహిళలు హెచ్ పి వి సర్వైకల్ క్యాన్సర్తో బాధపడుతున్నారని, సుమారు 77,348 మంది ఈ వ్యాధితో మరణిస్తున్నారని ఇటీవలి గణాంకాలు సూచిస్తున్నాయి.

హెచ్పివి సంక్రమణకు వయస్సు ఒక ముఖ్యమైన ప్రమాద కారకం, కౌమారదశ 15 నుండి 25 సంవత్సరాల వయస్సు గల యువకులు చాలా హానికరమైనవారు చాలా కొత్త కేసులకు కారణమవుతారు. హెచ్ పి వి వ్యాక్సిన్లు వల్ల కలిగే 90% కంటే ఎక్కువ క్యాన్సర్లను నివారించే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి.కమ్యూనిటీలలో హెచ్ పి వి వ్యాక్సినేషన్ గురించి మరింత అవగాహన పెంచాలని రక్షణ నివారణ దిశగా చర్యలు తీసుకోవాలని మేము ఆశిస్తున్నాము. ఈ సందర్భంగా ఫెమినా మిస్ ఇండియా వరల్డ్ 2024 విజేత నికితా పోర్వాల్ మాట్లాడుతూ, "నివారించదగిన హెచ్ పి వి సంబంధిత వ్యాధులు సర్వైకల్ క్యాన్సర్ వంటి అంటు వ్యాధుల నుండి తమను తాము రక్షించుకోవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడానికి భారతదేశంలోని మహిళలకు అవగాహన సాధికారత కల్పించడానికి ఉద్దేశించిన ఈ ప్రయత్నంలో భాగం కావడం నాకు గౌరవంగా ఉంది. వయస్సుతో సంబంధం లేకుండా మహిళలందరూ వారి ఆరోగ్యం శ్రేయస్సును చూసుకోవాలని నేను గట్టిగా ప్రోత్సహిస్తున్నాను. గైనకాలజిస్ట్ తో సంప్రదింపులు చేయటం ఈ ప్రయాణంలో కీలకమైన మొదటి అడుగు కి ఈ రోజు వారి గైనకాలజిస్టులను సంప్రదించాలని నేను కోరుతున్నాను. గుర్తుంచుకోండి, ఎందుకు వేచి ఉండడం? వ్యాక్సిన్ వేసుకోండి.

వృత్తిలో గాయపడిన గీత కార్మికులకు ఉచిత వైద్యం

– డాక్టర్ శిగ విజయకుమార్

విజయ్ కుమార్ ను సన్మానించిన కల్లుగీత కార్మిక సంఘం నాయకులు

కాజీపేట, డిసెంబర్ 03(వుదయం ప్రతినిధి) : వృత్తిలో గాయపడిన గీత కార్మికులకు ఉచిత వైద్యం అందిస్తున్నామని, గౌడబిడ్డగా నాకు సంతృప్తి ఇచ్చిన అంశం అని డాక్టర్ శిగ విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నాగోల్ లోని సుప్రజ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ కుమార్,తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి రమణయ్య, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లుగారు హనుమకొండ జిల్లాకు వచ్చిన సందర్భంగా హనుమకొండ జిల్లా కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్ష,కార్యదర్శులు గౌని సాంబయ్య గౌడ్,బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వృత్తిలో గాయపడిన గీతా కార్మికులకు ఉచిత వైద్యం అందిస్తున్న గౌడబిడ్డ శిగ విజయకుమార్ గౌడ్ ను కాజీపేటలో సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ గీత కార్మికులు తమ వృత్తిలో సరేనా ఆదరణ లేకపోవడంతో జీవితం దుర్భలం అవుతున్నదని, అలాంటివారికి హైదరాబాద్ నాగోల్ లోని సుప్రజా హాస్పిటల్ లో తాటి చెట్లపై పడిన గీత కార్మికులకు ఉచిత కార్పొరేట్ వైద్యం అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ సురుగు రాజేష్ గౌడ్, కాజీపేట మండల

అధ్యక్షుడు మోడం రాజేందర్ గౌడ్, జిల్లా గౌరవ సలహాదారు బుర్ర రాజన్ బాబు, అయినవోలు మండల ప్రధాన కార్యదర్శి కార్తీక్, సోమిడీ సొసైటీ అధ్యక్షుడు చిర్ర నర్సింగ్ గౌడ్, హనుమకొండ డిపో మాజీ డైరెక్టర్ మోడం సురేందర్ గౌడ్, టి శ్యాం సుందర్, మడ్డి దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుల హక్కులకై సాధనకై పోరాడుదాం.!

– జీవో ప్రకారం 5 ఎకరాల భూమిని సొసైటీలకు కేటాయించాలి

– కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గౌని సాంబయ్య గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్

హనుమకొండ, డిసెంబరు 03(వుదయం జిల్లా ప్రతినిధి) : కల్లుగీత కార్మిక హక్కుల సాధనకై పోరాటం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గౌని సాంబయ్య, బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు పిలుపునిచ్చారు. మంగళవారం ఐనవోలు మండలం వెంకటాపురం గ్రామంలో సొసైటీ అధ్యక్షులు మండల అధ్యక్షుడు బత్తిని నాగరాజు గౌడ్ అధ్యక్షతన సొసైటీ కమ్యూనిటీ హాల్ లో మండల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్ర సుధాకర్ గౌడ్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గౌని సాంబయ్య గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లుగీత కార్మిక సంఘం ఉద్యమ ఫలితంగానే పెన్షన్ పెంపు, సేఫ్టీ మోకులు వచ్చాయని తెలిపారు. గీత కార్మికుల ప్రధాన సమస్యలైన ఐదు ఎకరాల భూమి, గీత కార్మికుడు ఏ విధంగా మరణించిన 10 లక్షల ఎక్స్గ్రేషియా, జిల్లాలో నీరా ప్రాజెక్టులు, గీతా కార్మికులకు తగిన బడ్జెట్ కేటాయించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మిక సంఘం పిలుపునిస్తే

తక్షణమే స్పందించాలని ఈ సందర్భంగా వారు కోరారు. అందరం ఐక్యంగా పోరాటం చేసి గీతా కార్మికుల డిమాండ్లను సాధించుకోవాలని మండల అధ్యక్షుడు బత్తిని నాగరాజు గౌడ్ సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులు కారంగుల రవి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గట్టు కార్తీక్ గౌడ్ లను మండల కార్యవర్గం సన్మానించారు. ఈ మండల సభలో జిల్లా కార్యవర్గ సభ్యులు కారంగుల రవి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గట్టు కార్తీక్, వనమాల కనపర్తి సొసైటీ అధ్యక్షుడు మడ్డి శేఖర్ గౌడ్, కొండపర్తి సొసైటీ అధ్యక్షుడు మునిగాల వెంకటేష్ గౌడ్, సింగారం సొసైటీ అధ్యక్షుడు మునగాల శ్రీనివాస్ గౌడ్, నందనం సొసైటీ అధ్యక్షుడు బుర్ర సురేందర్ గౌడ్, సొసైటీ ఉపాధ్యక్షులు మండల కుమారస్వామి గౌడ్, వల్లాల నాగయ్య గౌడ్, మడ్డి దేవేందర్ గౌడ్, మోడెం కృష్ణమూర్తి గౌడ్, గట్టు మల్లయ్య గౌడ్, దూసరి చేరాలు గౌడ్, దొనికెన వెంకటేశ్వర్లు గౌడ్, మండల శ్రీనివాస్ గౌడ్, పూజారి వెంకటేష్ గౌడ్, రమేష్ గౌడ్, మోడెం వెంకటేశ్వర్లు గౌడ్, బండి వెంకటేశ్వర్లు గౌడ్, గీతా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ రైస్ విదేశాలకు తరలించడం వెనుక పెద్ద మాఫియా

ఇదో జాతీయ స్థాయి కుంభకోణం

దీనిపై కేంద్ర ప్రభుత్వం సీబీఐతో విచారణ జరిపించాలి

ఐహెచ్ఆర్ఏ స్టేట్ సివిల్ రైట్స్ చేర్మెన్ కారణం తిరుపతి నాయుడు డిమాండ్

గుంటూరు డిసెంబర్ 3 : రాష్ట్రంలో పీడీఎస్ రైస్ విదేశాలకు తరలించడం వెనుక పెద్ద మాఫియా..ఉందని ఐహెచ్ఆర్ఏ స్టేట్ సివిల్ రైట్స్ చేర్మెన్ కారణం తిరుపతి నాయుడు ఆరోపించారు. ఇదో జాతీయ స్థాయి కుంభకోణం అని పేర్కొన్నారు.. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. దీనిపై సీబీఐతో విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.పేదల పొట్టకొట్టి 48 వేల కోట్ల రూపాయల ప్రజల డబ్బును పందికొక్కుల్లా తినేసిన దోపిడీ చేశారని మండిపడ్డారు. తిలా పాపం తలా పిడికెడు అన్నట్లు.. రేషన్ బియ్యం స్మగ్లింగ్ వెనుక ప్రజా ప్రతినిధుల ప్రమేయం ఉందని ఆరోపించారు. కింద నుంచి ఉన్నత స్థాయి వరకు కొంతమంది అవినీతి అధికారుల పాత్ర ఉందన్నారు.ఎవరికి దక్కాల్సిన వాట వాళ్లకు చేరుతుండటంతో నిఘా వ్యవస్థ పూర్తిగా కళ్ళుమూసుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గడిచిన మూడేళ్లలో రాష్ట్రంలోని పోర్టుల నుంచి 2 కోట్ల టన్నుల రేషన్ బియ్యం అక్రమంగా రవాణా అయ్యిందంటే మన చెక్ పోస్టుల పని తీరు ఏంటో అంచనా వేయొచ్చన్నారు. ఏ స్థాయిలో అవినీతి జరుగుతుందో అర్థం చేసుకోవచ్చని తెలిపారు. "అక్రమ బియ్యాన్ని పట్టేందుకు మీరు బోట్లు వేసుకొని సముద్రంలో హడావిడి చేయడం కాదు. నిజాలు నిగ్గు తేల్చండి" అంటూ కూటమి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు."పేదలకు దక్కాల్సిన రేషన్ బియ్యం అక్రమంగా పోర్టు దాకా ఎలా చేరుతుంది ? మూడేళ్లలో 2 కోట్ల టన్నుల రేషన్ బియ్యాన్ని ఎలా సేకరించారు ? దీని వెనకున్న బియ్యం దొంగలెవరు? రూ.48 వేల కోట్లు ఎవరెవరు తిన్నారు? అప్పటి ప్రభుత్వ పెద్దలకు బియ్యం మాఫియాతో సంబంధాలు ఉన్నాయా? కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐతో విచారణ జరిపించాలి" తిరుపతి నాయుడు డిమాండ్ చేశారు.

పరికిపండ్లను అభినందించిన వన్నాల!

హైదరాబాద్, డిసెంబర్ 03(వుదయం ప్రతినిధి) : బిట్స్ ఫిలానీ హైదరాబాద్ క్యాంపస్ సమీపంలోని షామీర్ పేట్ అక్షర వనంలో మద్య ప్రదేశ్ పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ ప్రిన్సిపల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి(ఐఎఎస్)నూతన గృహ ప్రవేశం సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవానికి వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు,బీజేపీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ,ఢీంబాయ్ టీవీ సీఈవో,తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి వేముల సదానందం నేత హాజరై లు శాలువ కప్పి,విగ్నేశ్వరుని ప్రతిమ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.గృహ ప్రవేశం సందర్భంగా అందరు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు చేయడం సహజం!కానీ మద్య ప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి గృహప్రవేశం సందర్భంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు అన్నారు.

శ్రీకాంత్ చారి త్యాగం మరువలేనిది

జన్నారం,నవంబర్ 3(వుదయం విలేఖరి) శ్రీకాంత్ చారి త్యాగం మరువలేనిదని అఖిల భారత విశ్వకర్మ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు శ్రీరాముల గంగాధర్ అన్నారు.మంగళవారం రోజున శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావము కోసం ప్రాణాలు అర్పించిన కాసోజు శ్రీకాంత చారి త్యాగం తెలంగాణ చరిత్రలో నిలిచిపోయిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీరాముల వెంకటేష్, శ్రీనివాస్,రమేష్ రామచంద్రం మన్మద చారి,విజయ్, ఇందూరి సత్యం,రాగుల చారి,సాయి,శోభన్,శ్రీధర్, శ్రీను పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి మండల బిజెపి పార్టీ

దమ్మపేట డిసెంబర్03(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాదమ్మపేట మండల 'తహసిల్దార్' గార్కి మండల బిజెపి పార్టీ తరపునతెలియచేయునది ఏమనగా,ఆరు గ్యారంటీలు, 420 హామీలతో, ప్రజలకు అబద్దపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, 100 రోజుల్లోనే అన్ని హామీలు అమలు చేస్తామని బూటకపు హామీలు ఇచ్చినది. పింఛను 4000/-. ఆడపడుచులకు -2500/-. పెళ్లి జంటలకు తులం బంగారం. నిరుద్యోగికి నిరుద్యోగ బృతి - 4000/. రైతులకు రైతు భరోసా అని - 15000/-. వ్యవసాయ కూలీలకు 12000/-. ఆడపిల్లలకు స్కూటీలు, ఇలాంటి హామీలు ఇచ్చి, ప్రజలను మోసం చేసి, అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మీరు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయకపోతే బీజేపీ పార్టి శ్రేణులు ప్రజల పక్షాన అందోళన చేసి మీ ప్రభుత్వాన్ని నిలదీసే రోజు వచ్చింది. అని దమ్మపేట బి.జె.పి పార్టీ తరపున తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి సిద్ధ శుద్ధి ఉంటే వెంటనే మీరు ఇచ్చిన హామీలను అమలుచేయాలనీ డిమాండ్ చేశారు

లేదంటే త్వరలోనే రాష్ట్ర వ్యాప్తముగా మా పార్టి తరపున ధర్నాలు,చేపడతామని హెచ్చరిస్తున్నాము అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల నాయకులు ఉడుతనేని విశ్వేశ్వరరావు, గూడ ముత్యాలరావు, పూసి ప్రసాద్ ,పల్లపు వెంకటేశ్వరరావు, వాసం పోలయ్య, సొరకాయల సీతారాములు, పసుపులేటి నాగరాజు ,పసుమర్తి పుల్లారావు, సూరే మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు

రాయపర్తి డిసెంబర్ 3 (వుదయం ప్రతినిధి):మండలం మైలారం గ్రామంలో నిరుపేద కుటుంబనికి చెందిన జలగం లక్ష్యయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆ కుటుంబనికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి సహాయంతో 50 కేజీల బియ్యం నూనె 5 కేజీలు ఆ కుటుంబానికి మాజీ జెడ్పిటిసి రంగ కుమార్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, పార్టీ నాయకులు గుడెల్లి వెంకటయ్య, బైరు యాకయ్య, గబ్బేట యాకయ్య, గాడిపెల్లి రాములు, చిర్ర బిక్షపతి, చిర్ర దర్గయ్య, గాడిపెల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గూడెంలో వైద్య పరీక్షలు

జన్నారం,నవంబర్ 3(వుదయం విలేఖరి) పోషకాహార లోపంతో సికిల్ సెల్ ఎనీమియ వ్యాధికి గురవుతామని జన్నారం ప్రభుత్వ వైద్యులు అన్నారు.మంగళవారం రోజున ఉదయం తపాలాపూర్ అనుబంధ గ్రామమైన కోలంగూడ లో గిరిజనులకు సికిల్ సెల్ ఎనీమియా వైద్య పరీక్షలు చేశారు.రక్తహీనత,పోషకాహార లోపం వలన వ్యాధికి గురవుతామని కావున మంచి పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎంఎల్హెచ్పి సందీప్,హెల్త్ అసిస్టెంట్ లు కొల్లూరి కమలాకర్,మాధవి,ఆశా లు విజయ,లలిత,గ్రామస్తులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని గౌరవించని వారు వర్గీకరణ వ్యతిరేకులే ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ

జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 03(వుదయం ప్రతినిధి) భారత రాజ్యాంగాన్ని గౌరవించని వారే వర్గీకరణకు వ్యతిరేకులని ఎమ్మార్పీఎస్ మహాదేవపూర్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ అన్నారు మంగళవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో వర్గీకరణ వ్యతిరేకుల దిష్టిబొమ్మ తో నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ వర్గీకరణను అడ్డుకుంటే సహించేది లేదని మందకృష్ణ మాదిగ మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తే తరిమి తరిమి కొడతామని తెలంగాణ లో తల దాచుకోడని కూడా చోటు దొరకదని మాలలో కొందరు వర్గీకరణను వ్యతిరేకిస్తున్నారని అన్నారు మను వాద పార్టీలో చేరి రాజకీయ పబ్బం కోసం ఊసరవెల్లిలా పార్టీలు మార్చిన ఘనత ఎమ్మెల్యే వివేక్ కుటుంబానీదే అని గుర్తు చేస్తూ ఇప్పటికైనా వర్గీకరణకు సహకరించి కలిసి ఉండే ప్రయత్నం చేయాలని పిలుపునిస్తున్నాం అని అన్నారు మీ స్థాయి మందకృష్ణ మాదిగ విమర్శించే స్థాయి కాదని ఇప్పటికైనా మాదిగలతో కలిసివచ్చి వర్గీకరణ సాధించుకొని కలిసి ఉండే ప్రయత్నం చేయాలని కోరుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో తుడిచేర్ల దుర్గయ్య మాట్లాడుతూ వర్గీకరణ అడ్డుకుంటే చూస్తూ ఊరుకోమని వర్గీకరణ ద్వారానే సమన్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే వివేక్ ని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల యువ సేన అధ్యక్షులు మంథని రవితేజ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు కొయ్యల భాస్కర్ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి లింగాల నిఖిల్ ఎంఆర్పిఎస్ నాయకులు లింగాల సాగర్ పేట దేవేందర్ అంబాల దుర్గ ప్రసాద్ అంబాల వెంకటేష్ పలుగుల గ్రామ శాఖ అధ్యక్షులు మంద బానేష్ నాయకులు లింగాల సుశాంత్ చింతకుంట్ల రాము బెల్లంపల్లి జాషువా చింతకుంట్ల సదానందం తదితరులు పాల్గొన్నారు

ఎన్ఎంసి లో ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాలు...

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 3,(వుదయం ప్రతినిధి),తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ ముఖ్య అతిథిగా మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ఆద్వర్యంలో కమిషనర్ సాబేర్ అలి కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులతో కలిసి ప్రగతినగర్ బతుకమ్మ ఘాట్ నుండి మోర్ సూపర్ మార్కెట్ మీదుగా తిరిగి బతుకమ్మ ఘాట్ వరకు ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు, విద్యార్థులు, మహిళా సంఘాలు, వయోజనులతో కలిసి 2%ఖ% రన్ నిర్వహించారు. అదే విధంగా హెల్త్ క్యాంప్ లో వైద్య పరీక్షలు నిర్వహించుకుని, స్వయం సహాయక బృందాలకు, వీధి వ్యాపారులకు బ్యాంక్ లింకేజీ రుణల చెక్కులను, మున్సిపల్ కార్మికులకు పీపీఈ కిట్స్ ను ఎమ్మెల్యే, మేయర్ చేతుల మీదుగా అందించారు. అనంతరం మహిళల ఋతు అవగాహనపై శానిటరీ నాప్కిన్ ఇన్సినేటర్ మిషన్ యొక్క పనితీరును వివరించారు. స్వయం సహాకారక బృందాలచే ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ ను పరిశీలించిన అనంతరం కార్మికులకు పలు మొక్కలు అందజేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చిట్ల దివాకర్, వెంకట రామయ్య, శ్రీరాములు, ప్రణయ ధనరాజ్ యాదవ్, రవి కిరణ్, ఆవుల పావని జగన్ యాదవ్, గాజుల సుజాత, బాలాజీ నాయక్, లక్ష్మీ కుమారి, రాఘవేంద్రరావు, కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, నరసిహ రెడ్డి, ఆవుల జగదీష్ యాదవ్, జగన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందికి వైద్య పరీక్షలు - మండల వైద్యాధికారి డాక్టర్ విజయ్

%యాదాద్రి భువనగిరి / మోటకొండూరు : డిసెంబర్ వుదయం ప్రతినిధి : మండల పరిధిలోని అన్ని గ్రామాల గ్రామపంచాయతీ సిబ్బంది 45 మందికి, ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశామని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ విజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ ఆఫీసర్ ఎస్ చంద్రశేఖర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేర్కవేడు గ్రామ మేస్త్రి సంఘం అధ్యక్షులు బోళ్ల సమ్మయ్య

రాయపర్తి డిసెంబర్ 3 (వుదయం ప్రతినిధి):మండలం పెర్కవేడు గ్రామంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామ తాపీ మేస్త్రీల సంఘం అధ్యక్షుడిగా బోళ్ల సమ్మయ్య ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా... శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలోమండల ఉపాధ్యక్షుడు భూముల అంజయ్య, టిఆర్ఎస్ నాయకులు బొమ్మరి వీరస్వామి రత్నాకర్ రెడ్డి చిన్నాల రాజబాబు కృష్ణారావు బండి రాజబాబు కుల్ల వెంకన్న మంగి శెట్టి రాజు నిమ్మల రాజు భాష బోయిన సుధాకర్ సైదులు వెంకన్న కుమారు కృష్ణ సాయిలు పెద్ద సాయిలు నిమ్మల సంతోష రాంధన్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సేవాలాల్ విద్యార్థి సేన ప్రధాన కార్యదర్శిగా లావుడ్యా తిరుపతి నాయక్

కాసిపేట డిసెంబర్ 3 (వుదయం విలేకరి)కాసిపేట మండలం లోని లంబడితండ (కె) గ్రామంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగ్లోత్ మల్లేష్ నాయక్ అధ్యక్షతన జిల్లా కమిటీ అత్యవసర సమావేశం కాసిపేట మండల యూత్ అధ్యక్షుడు ఎన్నిక కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథులుగా

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజ్మీర తిరుపతి నాయక్,రాష్ట్ర ఉపాధ్యక్షులు జాదవ్ గజానంద్ నాయక్ లు, పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతి నాయక్ మాట్లాడుతు,ఈనెల 8 తారీకు నుండి భద్రాది కొత్తగూడెం నుండి ఆదిలాబాద్ జిల్లా వరకు ప్రజా రాగ్ జోల్ యాత్ర నిర్వహించడం జరుగుతుంది అని గిరిజనుల సమస్యలపై గిరిజన హక్కుల పోరాట సాధనకై యాత్ర నిర్వహించడం జరుగుతుంది కాబట్టి జిల్లాలో ఉన్న బంజారా గిరిజనుల బిడ్డలు ప్రతి ఒక్కరూ ఈ ప్రజా రాగ్ జోల్ యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు అనంతరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అనుబంధ కమిటీలు ఎన్నుకోవడం జరిగింది అని కాసిపేట మండల యూత్ అధ్యక్షులుగా బానోత్ రవి నాయక్, ను నియమించడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు ధారావత్ కైలాస్ నాయక్, జిల్లా విద్యార్థి సేన అధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శులు ధారావత్ రమేష్ బాదావత్ రమేష్,జిల్లా కార్యవర్గ నిర్వహక అధ్యక్షులు అజ్మేరా రాజేష్, జిల్లా యూత్ అధ్యక్షులు భూఖ్య రమేష్,భీమారం మండల అధ్యక్షులు మోతిలాల్,

లంబడి తండ కె గ్రామ అధ్యక్షులు రాజు,

గ్రామ నాయక్ గనిరాం, యూత్ కార్యదర్శి నాగేష్, సోమ గూడెం కే గ్రామ నాయక్ శ్రీనివాస్ నాయక్, మరియు సేవాలాల్ సేన సైనికులు గూగుల్త్ భీమా దేవ్ సింగ్ తిరుమల్ రాజమల్లు పాల్గొన్నారు

కెసిఆర్ పాలనలో రాజకీయాలకు తావులేదు. రేవంత్ పాలనలో ప్రజలకు తావులేదు.

- ప్రభుత్వము ఏర్పడి సంవత్సర కాలంలో ప్రజలకు చేసింది ఏమిటి.
- తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న పరిస్థితి మరల కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఏర్పడింది.
- అవగాహన లేని రేవంత్ సర్కార్ను ప్రజలు చిదరించుకుంటున్నారు.
- నియోజకవర్గంలో అభివృద్ధిని అడ్డుకున్న ఘనత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికే దక్కింది.
- పంటలపై అవగాహన లేని రేవంత్ ప్రభుత్వం.
- ఈనెల 7 తరువాత ఇంటింటికి అభివృద్ధిపై కడపత్రాల పంపిణీ.
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.

ఖానాపురం డిసెంబర్03(వుదయం ప్రతినిధి): మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పాలనలో రాజకీయాలకు తావు లేకుండా పథకం ఏదైనా జండా మోసిన కార్యకర్తలకె కాకుండా ప్రజలందరికీ పరిమితమయ్యే విధంగా పాలన అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు దాని, మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన ఏనుముల రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలకు తావు లేకుండా రాజకీయ నాయకులకే తావుఉన్నదని రెండు పార్టీల గల తేడాను ఇరువురు ముఖ్యమంత్రిలకు గల తేడాను రైతులు ప్రజలే ఆలోచించాలని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు అధ్యక్షతన గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చిక అశోక్ గౌడ్ షెడ్డులో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి ముఖ్య అతిథిగా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనె ఆర్థికంగా కోలుకోని స్థితిలోకి రైతులను నెట్టారని తెలుపుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు రైతులు ప్రజలు ఎదుర్కొన్న పరిస్థితిని మరల కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తూ, కెసిఆర్ పాలన ఏ పథకం పెట్టిన పల్లె నుంచి పట్నం వరకు అందే విధంగా కెసిఆర్ రూపకల్పన చేశారని తెలుపుతూ, రేవంత్ పాలనలో ఏ పథకం పెట్టిన వచ్చిన రాజకీయ నాయకులకె సరిపోవట్లేదని ఎద్దేవా చేశారు. ప్రస్తుత పరిస్థితులలో విద్యా, వైద్య, నిరుద్యోగ సమస్య, రహదారుల సమస్య ఇతర మౌలిక సదుపాయాలపై ఎలాంటి ఆలోచన లేకుండా ఒంటెద్దుపోకడలో రేవంత్ ప్రభుత్వం పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తూ, ఇప్పటికైనా రైతులకు ప్రజలకు ఉపయోగపడే విధంగా రేవంత్ పాలన అందించాలని రేవంత్ పార్టీకి ఉపయోగపడే పాలన చేయవద్దని రేవంత్ కు ప్రజల పక్షాన మాజీ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. రైతులు వేసిన పంటలలో దిగుబడి రాక రైతులు నానా ఇబ్బందులను ఎదుర్కొంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు లేదని రైతుల పక్షాన ప్రజల పక్షాన ఆవేదన వ్యక్తం చేస్తూ, నియోజకవర్గ ప్రాంతంలోని గతంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అడ్డగోలు అవగాహన లేని జీవోలు తెచ్చి నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకున్న ఘనత ప్రస్తుత ఎమ్మెల్యే మాధవరెడ్డిదని తెలుపుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సూచన మేరకు సంవత్సర కాలం వేచి చూచామని తెలుపుతూ రైతులు ప్రజలు గత పాలనకు ప్రస్తుత పాలనకు తేడా ఏమిటో అర్థమైంద తెలుపుతూ, ఈనెల 7 తరువాత నర్సంపేట నియోజకవర్గంలోని ప్రతి పల్లె తండ గ్రామంలో ఇంటింటికి బిఆర్ఎస్ గ్రామ మండల పార్టీ సమక్షంలో కడపత్రాలను పంపిణీ చేసి గతంలో బిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న అవినీతిని రైతులకు ప్రజలకు తెలిపి అవగాహన కల్పించి చైతన్యపరిచే విధంగా చేస్తామని మాజీ ఎమ్మెల్యే పెద్ది రైతులకు ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామసహాయం ఉపేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గూగులోతు బాలునాయక్, మాజీ సర్పంచ్ కాస ప్రవీణ్, మాజీ ఎంపీటీసీ బోడ పూలునాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ ఆజహర్, యూత్ నాయకులు వడ్డే రాజశేఖర్,

గంగాపురం రాజు, వడ్డే వెంకటేష్, నాయకులు రెడ్డి నాగార్జున్ రెడ్డి, మర్రి రామస్వామి, ఎస్కే మౌలానా,భూస అశోక్ యాదవ్, భూక్య వెంకన్న, ఉప్పు రాజు, బొప్పిడి పూర్ణచందర్ రావు, బందారపు శ్రీనివాస్ గౌడ్, చూడి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

80 % పైగా జనరల్ కేటగిరీ ఆచార్యులే

న్యూఢిల్లీ : ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)లలో బోధించే అధ్యాపకుల్లో ఎస్‌సి, ఎస్‌టి వర్గాలకు చెందిన వారు చాలా తక్కువ శాతం మందే ఉన్నారు. వీటిల్లో దాదాపు 80 శాతానికి పైగా జనరల్ కేటగిరీకి చెందిన అధ్యాపకులే బోధిస్తున్నారని ఆర్‌టిఐ (రైట్ టు ఇన్ఫర్మేషన్ – సమాచార హక్కు) ద్వారా వెల్లడైంది. రెండు ఐఐటిలు, మూడు ఐఐఎంల్లో అయితే జనరల్ కేటగిరీ వాటా 90శాతానికి మించిపోయింది. మరో ఆరు ఐఐటిల్లో, నాలుగు ఐఐఎంల్లో జనరల్ వాటా 80–90 శాతం మధ్య వుందని సమాచార హక్కు ద్వారా అందిన సమాచారం తెలియజేస్తోంది. ఈ ఏడాది సెప్టెంబర్ వరకు ఐఐటి, ఐఐఎంల సంస్థల నుంచి తీసుకున్న సమాచారం మేరకు ఈ విషయాలు వెల్లడయ్యాయి. ఐఐటి, ఐఐఎంలతోపాటు ఇతర విద్యా సంస్థల్లో అధ్యాపకుల పోస్టుల కోసం కేంద్రం రిజర్వేషన్లను కల్పించింది. ఓబిసిలకు 27 శాతం, ఎస్‌సిలకు 15 శాతం, ఎస్‌టిలకు 7.5 శాతం మేర రిజర్వేషన్లు ఇచ్చారు. వెనుకబడిన తరగతుల వారికి కేంద్రం అవకాశాలు కల్పించినా ఆచరణలో అవి అమలు కావడం లేదు. ఇండోర్ ఐఐఎంలో 109 పోస్టుల్లో 106 పోస్టులు జనరల్ కేటగిరీలోని వారితోనే నడుస్తున్నాయి. ఈ ఐఐఎంలో ఎస్‌సి, ఎస్‌టిలకు చెందిన అధ్యాపకులే లేరని ఆర్‌టిఐ తెలిపింది. ఇక ఉదరుపూర్‌లో కూడా 90 శాతానికి పైగానే, ఐఐఎం లక్నోలో కూడా 95 శాతానికి పైగా జనరల్ కేటగిరీకి చెందినవారే అధ్యాపకులుగా ఉన్నారు. ఆరు ఐఐఎంలను పరిశీలించినట్లైతే ఒక్క ఎస్‌టి కేటగిరికి చెందిన అధ్యాపకులు కూడా లేరు. బెంగళూరు ఐఐఎంలో 85 శాతానికిపైగా జనరల్ కేటగిరీ అధ్యాపకులు ఉన్నారు. అందుకే రిజర్వేషన్లకు తగ్గట్టుగా అధ్యాపకుల్ని నియమించాలని అక్కడ నిరసనలు జరిగాయి.

శక్తి కేంద్ర ఇన్చార్జిలతో సమీక్ష సమావేశం...

కోరుట్ల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ ఆధ్వర్యంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ లతో మాజీ ప్రజాప్రతినిధులతో నాయకులతో సమావేశం నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ ఇంచార్జ్ రాచకొండ యాదగిరి బాబు విచ్చేసి మాట్లాడుతూ పట్టణంలోని అన్ని కమిటీలు శక్తికేంద్ర ఇంఛార్జ్ లు బూత్ అధ్యక్షులు అండ్ కమిటీలు పార్టీ సూచించిన నియమ నిబంధనలకు అనుగుణంగా ఇచ్చిన సమయం లోపు అన్ని కమిటీలు ఏర్పాటు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు ఈకార్యక్రమంలో శక్తి కేంద్ర ఇన్చార్జిలు పట్టణ జిల్లా భారతీయ జనతా పార్టీ పదాధికారులు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ...

- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

కోరుట్ల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కోరుట్ల పట్టణ కల్లూరు రోడ్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం కోరుట్ల పట్టణ కోరుట్ల మండలాలకు సంబంధించిన 35 లక్షల 25 వేల 500 రూపాయల విలువగల 110 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు చీటీ వెంకట్రావు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సింగిరెడ్డి నారాయణరెడ్డి కౌన్సిలర్లు రహీం బట్టు సునీల్ కో ఆప్షన్ సభ్యులు అన్వర్ భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ప్రజాపాలన విజయోత్సవాలు..

కోరుట్ల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ పదవ వార్డులో గల అంబేద్కర్ పార్కులో మున్సిపల్ సిబ్బందితో క్లీన్ చేయించారు మండల పరిషత్ కార్యాలయం లో గల సెంటర్ పాయింట్ వద్ద ఉన్న చెత్తాచెదారాన్ని క్లీన్ చేయడానికి పరిశీలించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా అంబేద్కర్ పార్కును క్లీన్ చేసి చిత్తాచెదారని డాక్టర్ ద్వారా లిఫ్ట్ చేయడం జరుగుతుందన్నారు.

ప్రతి వార్డులో ఎక్కడైతే సెంటర్ పాయింట్ల వద్ద చెత్తాచెదారం ఉన్నచో క్లీన్ చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరుగుతుందని తెలిపారు స్పెషల్ సానిటేషన్ ద్వారా వార్డులలో మురికి కాలువలు తీయించడం జరుగుతుందని ప్రభుత్వ ఆసుపత్రులు ప్రభుత్వ పాఠశాలలో క్లీన్ చేయడం జరుగుతుందన్నారు ప్రజలు చెత్తను రోడ్డు మీద కాకుండా మున్సిపల్ వాహనాలకు అంది ఇవ్వాలని మున్సిపల్ కార్మికులకు ప్రజలు సహకరించాలని కోరారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు మోజీబ్ నిజాం అశోక్ నరేష్ పారి శుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ప్రవాసి ప్రజావాణిలో ఫిర్యాదు...

కోరుట్ల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం మోహన్ రావు పేట గ్రామానికి చెందిన శనిగరపు అరవింద్ మోర్తాడ్ మండలం షాట్పల్లి గ్రామానికి చెందిన కొంద్రు సాగర్లు ఉపాధి నిమిత్తం థాయిలాండ్ దేశానికి వెళ్లి అక్కడ ఇబ్బందులు పడుతున్నారని కుటుంబ సభ్యులకు తెలియగానే కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంతం రాజం గల్ఫ్ జేఏసీ అధ్యక్షులు గుగ్గిళ్ళ రవి గౌడ్ ల సూచన మేరకు కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత చేన్నమనేని శ్రీనివాసరావుని సంప్రదించగా మంగళవారం ప్రవాసి ప్రజావాణి ద్వారా ముఖ్యమంత్రికి అంబాసిడర్ డాక్టర్ బియం వినోద్ మంద భీమ్ రెడ్డి లతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు డాక్టర్ చిన్నారెడ్డి తో చర్చించినట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత చెన్నమనేని శ్రీనివాసరావు తెలిపారు ఈ కార్యక్రమంలో అంబాసిడర్ డాక్టర్ బియం వినోద్ కుమార్ తో పాటు మంద భీమ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సి ఎస్ ఆర్ ఫౌండేషన్ అధినేత చందమనేని శ్రీనివాసరావు తో పాటు గల్ఫ్ బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

శ్రీకాంతాచారి వర్ధంతి వేడుకలు...

కోరుట్ల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) తెలంగాణ మలిదశ పోరాటంలో తొలి అమరుడు నల్గొండ జిల్లాకు చెందిన విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ కాసోజు శ్రీకాంతచారి ఆయన ఆత్మబలి దానం తర్వాతే తెలంగాణ ఉద్యమం మరింత ఊపందుకుంది మంగళవారం కాసోజు శ్రీకాంత చారి వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటం వద్ద నివాళు లర్పించడం జరిగింది తెలంగాణ ఏర్పాటు తరువాత అతని స్మరిస్తూ అమరుడైన శ్రీకాంతాచారిని విశ్వబ్రాహ్మణ నాయకులు వర్ధంతి వేడుకలను నిర్వహించారు ఇట్టి వర్ధంతి వేడుకల్లో జగిత్యాల జిల్లా సేవాదళ్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బెజ్జారపు భూమాచారి మెట్పల్లి మండల కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఇల్లేందుల రాజు మెట్పల్లి టౌన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బెజ్జరాపు శ్రీనివాస్ తుమ్మనపల్లి రాజేందప్రసాద్ తాడూరి రంగయ్య శ్రీపాద లింబాద్రి సహకార సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పొలాస శేఖర్ ఇంద్రాల మల్లేశం బెజ్జరాపు గంగాధర్ కతిరాజ్ శంకర్ శ్రీగద్దె శేఖర్ గోగులకొండ జగదీష్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ చెక్కు అందజేత.

- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మేట్ పల్లి డిసెంబర్ 03 (వుదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెట్ పల్లి మండలం రాజేశ్వర్ రావు పేట గ్రామనికి చెందిన బి సాయిదేవి కి ప్రభుత్వం ద్వారా మంజూరైన 1 లక్ష రూపాయల విలువ గల ఎల్ఓసీ చెక్కును మంగళవారం బాధితురాలికి అందజేసిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన...

- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

కోరుట్ల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో కోటి 43 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించబోయే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కోరుట్ల పట్టణ నీటి సరఫరా కోసం అమృత్ స్కీం కింద 43 కోట్లతో నిర్మించబోయే అభివృద్ధి పనులకు మంగళవారం కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్ కమిషనర్ బట్టు తిరుపతి వివిధ వార్డుల వార్డ్ కౌన్సిలర్లు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం...

- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్
- మున్సిపల్ చైర్ పర్సన్ రానవేణి సుజాత సత్యనారాయణ

మెట్ పల్లి డిసెంబర్ 03 (వుదయం విలేఖరి) మెట్పల్లి మున్సిపల్ కార్యాలయం పక్కన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ని మంగళవారం కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మున్సిపల్ చైర్ పర్సన్ రానవేణి సుజాత సత్యనారాయణ తో కలిసి ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు శుచికరమైన రుచికరమైన టిఫిన్లు అందించాలని ఉద్దేశంతో రాజరాజేశ్వర పొదుపు సంఘానికి ప్రభుత్వం ద్వారా రుణం మంజూరు చేయడం జరిగిందని ఇట్టి రుణం ద్వారా వారు టిఫిన్ సెంటర్ ను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు అలాగే తొమ్మిది మహిళా పొదుపు సంఘాలకు ఒక కోటి ఐదు లక్షల రూపాయలతో కూడిన జంబో చెక్కును మహిళా సంఘాల ప్రతినిధులకు అందజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ వివిధ వార్డుల వార్డు కౌన్సిలర్లు మున్సిపల్ డిఈ మోప్మా టిఎంసి సోమిరెడ్డి శివ మోప్మా అధ్యక్షులు మోప్మా ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు

రైలులో సిల్వర్ జూబ్లీ వేడుకలు...

కోరుట్ల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ కోరుట్ల మెడికల్ షాప్ అధినేత గంప నరేష్ కుమార్ భాగ్యలక్ష్మి ల పెండ్లి రోజు తేదీ 29 11 2024 అలాగే కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖులు కమురాల భాస్కర్ అనితాదేవి దంపతుల పెండ్లి రోజు తేదీ 1 12 2024 కాగ తేదీ 1 12 2024 ఉదయం 12 గంటలకు సిల్వర్ జూబ్లీ వేడుకలను తిరుపతి రేణిగుంట రైల్వే స్టేషన్ లోని రైలులో నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రేణిగుంట రైల్వే స్టేషన్ టిసి సంజయ్ మలోత్ర విచ్చేసి కేక్ కట్ చేయించి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈకార్యక్రమంలో గంప నరేష్ కుమార్ భాగ్యలక్ష్మి కమురాల భాస్కర్ అనితాదేవి దంపతులతో పాటు కోరుట్ల పట్టణ 32వ వార్డు కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ మణి గంగలక్ష్మి శాంతాన్ కుమార్ ఉ మాదేవి దీక్షిత రేణుకృషియా రైల్వే అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

మందకృష్ణ పై మండిపడ్డ అంబేద్కర్ మాల సంఘ నాయకులు...

- మాదిగలకు తాము అండగా ఉంటాం...

కోరుట్ల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) మనువాదులు ఎవరు మందకృష్ణ అని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాల సంఘ నాయకులు మందకృష్ణను ప్రశ్నించారు మంగళవారం కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మనువాదుల పార్టీతో చేతులు కలిపిన నీవు మళ్లీ మనువాదు అని అనడం ఎంతవరకు సమంజసం కారంచేడు పోరాటాన్ని మర్చిపోయావా మందకృష్ణ అని ప్రశ్నించారు స్వలాభం కొరకు 30 సంవత్సరాలుగా మాదిగలను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నది నీవు కాదా అని అన్నారు 30 సంవత్సరాల క్రితం నీవు ఎలా ఉన్నావు..? మీ ఆస్తులు ఏమిటో అందరికీ తెలుసు అన్నారు మాదిగ దండోరా ప్రారంభం కంటే ముందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సంఘాలు ఎంతో బలంగా ఉన్నాయని గుర్తు చేశారు మాదిగ దండోరా వల్లే అంబేద్కర్ సంఘాలు ఐకమత్యం కూలిపోయిందన్నారు కొన్ని పార్టీలకు తొత్తుగా పని చేస్తూ మాదిగ జాతిని మోసం చేస్తున్నారని ఆరోపించారు సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలేంటో మీకు తెలుసా అని ప్రశ్నించారు దేశంలోని ఎన్ని రాష్ట్రాలు వర్గీకరణకు మద్దతు తెలుపుతున్నాయి తెలిపే రాష్ట్రాలు ఏవో మందకృష్ణకు తెలుసా అని వారన్నారు దేశంలోని అనేక రాష్ట్రాలు ఎస్సీలు వర్గీకరణను వ్యతిరేకిస్తున్నాయని గుర్తు చేశారు ముఖ్యంగా దేశంలోని బిజెపి పాలిత రాష్ట్రాలు ముందు వరుసలో వ్యతిరేకిస్తున్నాయన్నారు మనువాద పార్టీతో జతకట్టిన ప్రాంతీయ పార్టీలు మద్దతు తెలిపినట్టు నాటకాలు ఆడుతున్నాయని అన్నారు మందకృష్ణ ఎన్ని జిమ్మిక్కులు చేసిన వర్గీకరణ జరగదని వారన్నారు తెలంగాణ రాష్ట్రంలో 15 రోజుల్లోనే మాలలు వారి ఐక్యతను చాటేందుకు మొన్న జరిగిన మాలల సింహగర్జనని దానికి నిదర్శనం అన్నారు మాలల సింహ గర్జన కు హాజరైన మాల సింహాలను చూసి మందకృష్ణ లో వణుకు మొదలైందన్నారు మాలలను తాతలు ముత్తాతలు అని మాట్లాడడం మందకృష్ణకు తగదన్నారు మాదిగలు మాలలు తాతలు ముత్తాతల సమయంలో అన్నదమ్ముల్లాగా కలిసి మెలిసి ఉన్నారని వారు గుర్తు చేశారు మందకృష్ణ మాదిగ దండోరా ప్రారంభించిన నుండి కొంతమంది మాదిగ మనువాదులు మాలలను దూరం చేస్తున్నారని ఆరోపించారు మాదిగల్లో ఉన్న జ్ఞానవంతులు మేధావులు ఎన్నడు కూడా మాలలకు వ్యతిరేకంగా మాట కూడా మాట్లాడలేదని గుర్తు చేశారు మందకృష్ణ మాలలను మనువాదులు అనడం హాస్యాస్పదమన్నారు రాబోయే రోజుల్లో మనువాద పార్టీ మందకృష్ణ కు తగిన గుణపాఠం చెబుతుందని జోష్యం చెప్పారు ఎన్నికల అప్పుడు ఆ మనువాద పార్టీ ఇలాంటి స్వలాభం కోసం పనిచేసే వారిని ఎంపిక చేసుకొని ఓట్లను కూడగట్టే ప్రయత్నం చేస్తుందన్నారు ఏది ఏమైనా తాము మాదిగలకు వ్యతిరేకం కాదని రాజ్యాంగ హక్కు ప్రకారం వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఎస్సీ సామాజిక వర్గాలు ఉప కులాలు ఒకటిగా ఉంటూ మనువాద పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు ఈనెల 1న హైదరాబాదులో జరిగిన మాలల సింహగర్జనకు జగిత్యాల జిల్లా నుండి వేలాదిగా తెలంగాణ రాష్ట్రం నుండి లక్షలదిగా ఇతర రాష్ట్రాల నుండి వేలాదిగా తరలివచ్చిన మాల సోదరులకు కుల బాంధవులకు మహిళలకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు ఇదే స్ఫూర్తిని రాబోయే రోజుల్లో కొనసాగిస్తూ మాల మాదిగలను విడగొట్టి మనువాద పార్టీలకు తగిన బుద్ధి చెబుదామని పిలుపునిచ్చారు ఈ విలేకరుల సమావేశంలో బలిజ రాజారెడ్డి ఉయ్యాల శోభన్ బాబు బద్ది మురళీధర్ భూపెల్లి నగేష్ కండ్లే నరేష్ బద్రి సురేష్ మైస రాజేష్ దామ శ్రావణ్ కోడిపెల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు...

- లలిత మాత సారీ సెంటర్ ప్రారంభం...
- ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

కోరుట్ల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా జగిత్యాల పట్టణ 29వ వార్డులో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మంజూరైన లలితా మాత సారీ సెంటర్ ను 41వ వార్డులో గాయత్రి విశ్వకర్మ భవనంలో వసుధ పూజా స్టోర్ ను ప్రారంభించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 5 కోట్ల నిధులతో మహిళ డిగ్రీ కళాశాల అభివృద్ధి కృషీ చేస్తానని పురాని పెట్ కొత్త వాడ స్కూల్ లలో సైన్స్ ల్యాబ్ ఏర్పాటు మహిళ శక్తి మంచి కార్యక్రమం మహిళలు రుణాలు తీసుకుని వ్యాపారం చేసి లాభాలు పొందాలన్నారు ఉ చిత విద్యుత్ సిలిండర్ 500 ఉచిత బస్ ఇలా అనేక పథకాలు అమలు చేస్తున్నామన్నారు రాష్ట్రంలో ఏడాది పాలనలో 55 వేల ఉద్యోగాల భర్తీ జగిత్యాల జిల్లాకి 2 కొత్త అంబులెన్స్ లు మంజురయ్యాయన్నారు 5 కోట్లతో టి ఆర్ నగర్ లో యాక్ట్ అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్ కేంద్రం స్కిల్ యూనివర్శిటీకి అనుసంధానం చేయటం జరిగిందని 100 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరయ్యాయని అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేయటకి ప్రభుత్వంతో కలిసి పనిచేస్తానన్నారు అందరి సహకారంతో జగిత్యాల అభివృద్ధి కృషి చేస్తానన్నారు అంగడి బజార్ కూరగాయల మార్కెట్లో పట్టణ ప్రగతి నిధులు 30 లక్షలతో నిర్మించిన 21 స్టాల్స్ ను ప్రారంభించారు అంగడి బజార్ నుండి దేవిశ్రీ గార్డెన్ వరకు ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు దేవిశ్రీ గార్డెన్స్ లో 164 మహిళా పొదుపు సంఘాలకు 2 కోట్ల 18 లక్షల బ్యాంకు లింకేజీ చెక్కులను పంపిణీ చేశారు చిరు వ్యాపారులకు 25 లక్షల స్ట్రీట్ వేండర్ చెక్కులను పంపిణీ చేశారు 13 మహిళా సంఘాలకు 63 మంది లబ్ధిదారులకు 3 కోట్ల 20 లక్షల ఇందిరా మహిళా శక్తి చెక్కులను పంపిణీ చేశారు మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు దుస్తులు సబ్బులు సేఫ్టీ కిట్స్ అందజేశారు ఉత్తమ పారిశుద్ధ కార్మికులకు అవార్డు అందజేసి శాలువా తో సన్మానించారు ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు 9 లక్షల ప్రోసీడింగ్ పత్రాలను లబ్ధిదారుకు అందజేశారు టీపీసీసీ స్పోక్స్ పర్సన్ శ్రీనివాస్ తో కలిసి మున్సిపల్ మోప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ లను పరిశీలించారు మున్సిపల్ కార్మికులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు ఈకార్యక్రమంలో టిపిసిసి స్పోక్స్ పర్సన్ శ్రీనివాస్ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం కమిషనర్ చిరంజీవి కౌన్సిలర్లు పంబాల రామ్ కుమార్ కప్పల శ్రీకాంత్ అనుమళ్ళ కృష్ణ హరి క్యాధసు నవీన్ బొడ్ల జగదీష్ పిట్ట ధర్మరాజు పద్మావతి పవన్ జయశ్రీ కోలగాని ప్రేమలత సత్యం అల్లే గంగసాగర్ మాజీ లైబ్రరీ డైరెక్టర్ చేట్పల్లి సుధాకర్ మేప్మా ఏఓ శ్రీనివాస్ నాయకులు రవీందర్ రావు ఓద్ది రామ్మోహన్ రావు దాసరి ప్రవీణ్ రంగు మహేష్ గట్టు రాజు శ్రీనివాస్ శ్రీ రామ్ బిక్షపతి శంకే మహేష్ టీఎంసీ రజిత కౌన్సిలర్లు నాయకులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టిషర్ట్ ల అందజేత...

కోరుట్ల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) తమ కుమారుడి స్మారకార్థం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టి షర్ట్ లను అందించి తమ జ్ఞాపకాన్ని పంచుకొన్న సంఘటన లక్ష్మి పూర్ లో జరిగింది జగిత్యాల రూరల్ మండలం లక్ష్మి పూర్ గ్రామానికి చెందిన పన్నాల శ్రీనివాస్ రెడ్డి అకాల మరణం పొందారు ఆయన జ్ఞాపకాలతో జీవిస్తున్న మృతుని కుటింబికులు తమ వంతుగా ఇతోదిక సహాయాన్ని చేయాలని తలచారు అందులో భాగంగా శ్రీనివాస్ రెడ్డి తల్లి పన్నాల లక్ష్మి తన కుమారుడి జ్ఞాపకార్థం లక్ష్మి పూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లోని విద్యార్థుల సౌకర్యం కోసం వంద టి షర్ట్ లను మంగళవారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు ఈకార్యక్రమంలో పన్నాల జీవన్ రెడ్డి రక్షణ గాయత్రి సరోజన విజయ సుజాత మల్లిశ్వరి శ్రీనివాస్ హరి కృష్ణ తోపాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను నేర్పించాలి...

- ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో అధర్మ మాడల్ స్కూల్‌ను ఆకస్మిక తనిఖీ...

- జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్

మెట్ పల్లి డిసెంబర్ 03 (వుదయం విలేఖరి) పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యను నేర్పించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు మంగళవారం ఇబ్రహీంపట్నం మండలంలోని అధర్మ మాడల్ స్కూల్ ను డీఈవో తో కలిసి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈసందర్భంగా కలెక్టర్ పాఠశాలను మొత్తం సందర్శించి విద్యార్థుల స్థితిగతులను వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు అదే విధంగా విద్యా ప్రమాణాలు మౌళిక సదుపాయాల తీరును కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు క్లాస్ రూమ్ లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని కలెక్టర్ ఆరా తీశారు అదే విధంగా ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని కలెక్టర్ హాజరు పట్టికను పరిశీలించారు పాఠశాలలోని ప్రతీ విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించాలని సర్కారు బడుల్లో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు పని చేస్తున్నారని భావి తరాలకు అవసరమైన విద్యా బోధన చేయడం జరుగుతున్నదని తెలిపారు ఇందులో భాగంగా వంట గదిని డైనింగ్ హాల్ తో పాటు ఆహార పదార్థాలను స్టోర్ రూంను తనికి చేశారు అలాగే స్కూల్ కి అనుబంధంగా ఉన్న గర్ల్స్ హాస్టల్ ని ఆకస్మికంగా తనికీ చేసి హాస్టల్ గదులను వసతులను పరిశీలించడం జరిగింది ఈకార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కె రాము ఎమ్మార్వో ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి వినతి...

- టి ఎస్ యు టి ఎఫ్ జగిత్యాల జిల్లా

కోరుట్ల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు టి ఎస్ యు టి ఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుకోవెల శ్యామ్ సుందర్ అంబటి భూమేశ్వర్ లు వినతి పత్రం అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల శాపంగా మారిన నూతన పెన్షన్ విధానం మొదట కేంద్ర ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా 2003 డీ ఎస్ సి ఉపాధ్యాయిలను పాత పెన్షన్ విధానాలోకి తీసుకు వస్తూ మిగితా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులను పాత పెన్షన్ విధానాన్ని కల్పించాలన్నారు ప్రభుత్వ ఉత్తర్వులు 317 లో మంత్రివర్గ ఉప సంఘం వెంటనే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ దంపతులకు అవకాశం కల్పించాలి కస్తూరిబా పాఠశాల సిబ్బందికి కనీస వేతనాన్ని అందజేయాలనీ గురుకుల పాఠశాలలో పని వేళల సమయాన్ని సవరించాలని కోరారు

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి...

- టీ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

కోరుట్ల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ ప్రభుత్వంను కోరారు మంగళవారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా స్థాయి సమావేశం జరిగింది ఈసందర్భంగా 2025 క్యాలెండర్లను డైరీలను సబ్యులకు అందజేశారు డిసెంబర్ 17 న జాతీయ పెన్షనర్స్ దినోత్సవం ఘనంగా జరపాలని తీర్మానించారు అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్య సేవలు అందించాలని మార్చి 2024 నుంచి రిటైర్మెంట్ అయిన వారికి రావాల్సిన జిపిఎఫ్ గ్రాట్యుటీ కమ్యూటేషన్ లీవ్ సాలరీ తదితర ప్రయోజనాలు వెంటనే విడుదల చేయాలని వైద్య ఖర్చుల బిల్లులు సత్వరం చెల్లించాలని పెన్షనర్స్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వంను కోరారు ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్ కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం సహాయ అధ్యక్షులు పిసి హన్మంత రెడ్డి ఉపాధ్యక్షులు వేల్ముల ప్రకాష్ రావు ఎండి యాకూబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు కే సత్యనారాయణ మహిళా కార్యదర్శి కరుణ సంయుక్త కార్యదర్శులు దిండిగాల విఠల్ ఉప్పుగళ్ల మురళీధర్ జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి రాజేశ్వర్ కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం కార్యదర్శి రాజ్ మోహన్.మెట్ పల్లి అధ్యక్షులు గంగాదర్ మల్యాల అధ్యక్షులు ఎండి యాకూబ్ ధర్మపురి అధ్యక్షులు కండ్లే గంగాధర్ కార్యదర్శి దుబ్బేశం తదితరులు పాల్గొన్నారు

ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడు మృతి

చెన్నూరు డిసెంబర్ 03వుదయం : ఆర్టీసీ బస్సు-టీవీఎస్ వాహనం ఢీకొని ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన విషయం కోటపల్లి మండలం లక్ష్మీపూర్ పెట్రోల్ బంకు సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కోటపల్లి మండలం లక్మిపూర్ పెట్రోల్ బంక్ సమీపంలో ఆర్టీసీ బస్ బైక్ ఢీ కొని లక్ష్మిపూర్ గ్రామానికి చెందిన పానం కిరణ్ గంగయ్య వయసు 24 సంవత్సరాలు ఆర్ టీ సీ బస్సు ఎదురెదురుగా బలంగా ఢీ కొట్టడంతో. ఈ ప్రమాదంలో కిరణ్ అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోటపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కోటపల్లి పోలీసులు తెలిపారు.

వ్యవసాయ మార్కెట్ యాడ్ ను సందర్శించిన చైర్మన్ కూన గోవర్ధన్



మెట్ పల్లి డిసెంబర్ 3 (వుదయం విలేకరి) మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ యాడ్ ను మంగళవారం వ్యవసాయ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ సందర్శించారు అనంతరం చైర్మన్ కూన గోవర్ధన్ మాట్లాడుతూ రైతులకుగన్ని (బార్ధన్) సంచులు తక్కువ ఉండడంతో ఉన్నతాధికారితో మాట్లాడి రేపు 3000 గన్ని (బార్ధన్) సంచులు మార్కెట్ యార్డ్ కు వస్తాయన్నారు అలాగే రైతులకు ఏ ఇబ్బంది కలగకుండా చూడాలని వడ్ల కొనుగోలు సొసైటీ అధికారులు తెలిపారు రైతులను అడిగి వారి సమస్యలు తెలుసుకున్నారు ఈకార్యక్రమంలో కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి సూపర్వైజర్ హరికృష్ణ కంప్యూటర్ ఆపరేటర్ సతీష్ రైతులు తదితరులు పాల్గొన్నారు

టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావుకు సన్మానం...

- మున్సిపల్ కాంట్రాక్ట్ సంఘం నేతలు...

మెట్ పల్లి డిసెంబర్ 3 (వుదయం విలేకరి) మెట్ పల్లి మున్సిపల్ కాంటాక్ట్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావుని ఇటీవల మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కూన గోవర్ధన్ ని కాంట్రాక్టర్ సంఘం అధ్యక్షులు బూరం లక్ష్మణ్ కాంట్రాక్టర్లు కలిసి శాలువతో సన్మానించారు అనంతరం వారికి మున్సిపల్ కాంట్రాక్టు పనులు చేసిన ఆరు కోట్ల బకాయిలు త్వరగా మంజూరు చేయాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని వినతిపత్రం అందించారు ఈకార్యక్రమంలో అధ్యక్షులు బురం లక్ష్మణ్ జక్కం రాజేష్ చందా రామకృష్ణ బడే లక్ష్మణ్ జంగిడి లింబాద్రి షాబీర్ తిరుచుల్లా అర్జున్ సత్యనారాయణ మహేందర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ మొదటి దశ పోరాటంలో తొలి అమరుడైన శ్రీకాంత్ ఆచారికి నివాళులు...

మేట్ పల్లి డిసెంబర్ 03 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ మొదటి దశ పోరాటంలో తొలి అమరుడై ప్రాణాలు కోల్పోయిన అమరవీరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా సంఘ భవనంలో ఆయనకు నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షులు నాంపల్లి సింహాద్రి ఇల్లెందుల శ్రీధర్ నాంపల్లి మారుతి కోటగిరి సంతోష్ సుంకం మహేందర్ వంగల మహేందర్ శ్రీధర్ కలిగోట రాంబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు

ప్రైమరీ హెల్త్ సెంటర్ పనుల పర్యవేక్షణ...

- జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్

కోరుట్ల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ ప్రైమరీ హెల్త్ సెంటర్ 20 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న పనులను మంగళవారం పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ జగిత్యాల జిల్లాలోని ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణంలో ఉన్న పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరితగతిన పనులను నెల రోజుల్లో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ ఎమ్మార్వో ఎంపీడీవో ఈఈపిఆర్ అబ్దుల్ రహమాన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

గంజాయి పట్టివేత... వ్యక్తి అరెస్ట్

మెదక్, (2024 డిసెంబర్ 03 వుదయం ప్రతినిధి : చిన్న శంకరంపేట పోలీస్ స్టేషన్ నందు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... చిన్న శంకరంపేట మండల కేంద్రంలో లోని పరిశ్రమల ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్న సూరాజ్ అనే బీహార్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి అరెస్టు సుమారు పది వేల రూపాయల విలువగల గంజాయి, ఒక సెల్ ఫోన్ స్వాదీనం రిమాండు కు తరలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిఐతో పాటు ఎస్ఐ పాల్గొన్నారు.

ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 03(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో మంగళవారం దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు అనంతరం క్లస్టర్ హెడ్మాస్టర్ రాజిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ వైకల్యం శరీరానికే కానీ మనసుకు కాదని అన్నారు. దివ్యాంగులు ఏదో ఒక నైపుణ్యం దాగి ఉంటుందని దానిని వెలికి తీయడం తమ బాధ్యత అన్నారు. వారి జీవనశైలిలో మార్పు రావడానికి ప్రతి రోజు పాఠశాలకు పంపించాలని దానితో వారి శారీరక మానసిక అభివృద్ధి జరుగుతుందని అన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు మాట్లాడుతూ వైకల్యం శాపం కాదని వారిని ప్రోత్సహించడంతో వారు కూడా ఉన్నతంగా ఎదగడానికి అవకాశాలు ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ఐఈ ఆర్ పి నరేష్, ప్రధానోపాధ్యాయులు సరిత, కళ్యాణి, ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి ఆంజనేయులు ఫిజియోథెరపిస్ట్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు

విద్యకు పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- 125 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు

- ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి డిసెంబర్ 3 (ఆవుద యం ప్రతినిధి) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని పేద కుటుంబాల విద్యార్థులకు ఉన్నత విద్యాభ్యాసానికై వేల కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తున్నారని కల్వకుర్తి నియోజకవర్గానికి 125 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేశారని కల్వకుర్తి ప్రజల అదృష్టం అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు మంగళవారం వెల్దండ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో కంప్యూటర్ ల్యాబ్ ను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ వెనుకబడిన పాలమూరు జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధిపరిచేందుకు ముఖ్యమంత్రి కంకణం కట్టుకున్నారని ప్రధానంగా నియోజకవర్గంలో పాఠశాల అభివృద్ధికి 500 కోట్లు మంజూరు చేశారని కల్వకుర్తి నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డు రాష్ట్ర నెంబర్ బాలాజీ సింగ్, మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి,, సంజీవ యాదవ్ పర్వత రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, పుల్లయ్య,, నారాయణ , రాజశేఖర్ శ్రీనివాస్ యాదవ్, ,రషీద్, కృష్ణ ముదిరాజ్, రమేష్, ఎర్ర శీను, కృపానందం, భారత్ గౌడ్ తో పాటు పలువురు నాయకులు ఉన్నారు

న్యాయవాదులు మొగుళ్ళ రాజిరెడ్డి , పెంట రమేష్ లకు ఘన సన్మానం. మోత్కుపల్లి ప్రవీణ్

యాదాద్రి భువనగిరి/రాజాపేట, డిసెంబర్ 3. వుదయం ప్రతినిధి: న్యాయవాదుల దినోత్సవం సందర్భంగా ఆలేరు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు మొగుళ్ళ రాజిరెడ్డి , యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు. 1 పెంట రమేష్ న్యాయవాదులను మంగళవారం రోజున రాజాపేట మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు మోత్కుపల్లి ప్రవీణ్ మాట్లాడుతూ న్యాయవాద వృత్తి ఎంతో పవిత్రమైన వృత్తి అని అన్నారు. న్యాయవాదులు బాధ్యత గల గొప్ప వృత్తిలో ఉన్న న్యాయవాదులు పక్షపాతం చూపించకుండా న్యాయం వైపు నిలబడాలని కోరుకుంటునని అన్నారు . అనంతరం జర్నలిస్ట్ సంఘం జిల్లా నాయకుడు ఎం.డి యూసుఫ్ మాట్లాడుతూ న్యాయస్థానం చీకట్లో ఒక దీపమైతే ఆ దీపాన్ని వెలిగించే వ్యక్తులు న్యాయవాదులు అని ఘనంగా కీర్తించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు అందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్న నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు రేగు సిద్ధులు, రిటైర్డ్ టీచర్ పాకాల క్రిష్టోఫర్, మన్నే రాములు ,రావి కొండల్ రెడ్డి, పాండవుల బసవయ్య, ఎర్రగుంట ప్రభాకర్ , ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కుర్మ సంఘ భవనానికి ఎమ్మెల్యే కు వినతి పత్రం అందిస్తున్న రేగు సిద్ధులు.

డిసెంబర్ 3 రాజపేట/ఉదయం ప్రతినిధి: ఈరోజు యాదగిరిగుట్టలో మన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారికి రాజాపేట మండల కేంద్రంలో కురుమ సంఘం కమిటీ హాల్ నిర్మించుటకు వినతి పత్రం అందజేయడం జరిగింది. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు కురుమ సంఘం కమిటీ హాల్ నిర్మాణం కోసం కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో రాజాపేట కురుమ సంఘం మండల నాయకులు రేగు సిద్ధులు, కాకర్ల కనకయ్య, కాకర్ల భరత్, దోమల అభయ్, కాకళ్ళమల్లయ్య , రేగురాములు , రేగుసోమయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజపేటలో సహకార బ్యాంకు ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య.

యాదాద్రి భువనగిరి/రాజాపేట డిసెంబర్ 3 వుదయం ప్రతినిధి: ప్రతినిధి రాజాపేట మండల కేంద్రంలో నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ బ్రాంచ్ మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ సభ్యులు బీర్ల ఐలయ్య చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరగగా కార్యక్రమానికి నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ వైస్ చైర్మన్ ఏసి రెడ్డి దయాకర్ రెడ్డి, డైరెక్టర్స్ గొంగిడి మహేందర్ రెడ్డి, గుడిపాటి సైదులు , పాశం సంపత్ రెడ్డి , అందెం లింగం యాదవ్ , మొగిలి పాక రామచంద్రయ్య , నాబార్డ్ డీడీఎం వినయ్ కుమార్ , భువనగిరి యాదాద్రి జిల్లా డిసిఓ నామ శ్రీధర్ , ఎన్ డి సి సి బ్యాంకు జిఎం రవికాంత్ రెడ్డి , డీజీఎం కురువా నాయక్ , ఏజిఎం ఉదయ్ శ్రీ , బ్యాంకు మేనేజర్ అలీ షేర్ బ్యాంకు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా పాలన విజయోత్సవాలు...

కోరుట్ల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా తేదీ 3 12 2000 24 మంగళవారం మున్సిపల్ అర్బన్ డే కార్యక్రమాల్లో భాగంగా పట్టణంలోని ప్రత్యేక సానిడేషన్ పారిశుద్ధ్య పనులు చేపట్టారు అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని సాయిరాంపురం కాలనీలోని చిల్డ్రన్స్ పార్క్ యందు పట్టణంలోని వికలాంగులతో మూడవ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి సమావేశం ఏర్పాటు చేసి అనంతరం వారిని సన్మానించారు మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్ మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుండి కార్గిల్ చౌరస్తా వరకు మున్సిపల్ సభ్యులు మోప్మా సిబ్బంది మున్సిపల్ కార్యాలయ సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు బ్యాంకు లింకేజీ శ్రీనిధి లబ్ధిదారులకు రెండు కోట్ల 10 లక్షల రూపాయల చెక్కును మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్ తో కలిసి మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి పంపిణీ చేశారు మహిళా స్వశక్తి భవన్లో సాంస్కృతిక భారత నాట్యం జానపద గేయాలు వలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు అల్లమయ్య గుట్ట ఏరియాలో యు పి హెచ్ సి అమృత్ 2.0 కార్యక్రమాలను కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో కలిసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు పారిశుద్ధ్య కార్మికులలో ఉత్తమ పారిశుధ్య కార్మికులను గుర్తించి వారికి ప్రశంస పత్రాలు అందజేశారు పారిశుద్ధ్య కార్మికులకు వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఆరోగ్య శాఖ సిబ్బందిచే పలు రకాల హెల్త్ చెకప్ లు చేపట్టారు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు పిపి కిట్స్ సభ్యులు కొబ్బరినూనె యూనిఫాం బట్టలు సి డి ఎం ఎ ఆఫీస్ జూనియర్ డైరెక్టర్ పాల్గని కుమార్ చైర్పర్సన్ కమిషనర్ తో కలిసి పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్ వైస్ చైర్మన్ గడ్డమీద పవన్ కమిషనర్ బట్టు తిరుపతి వివిధ వార్డుల వార్డు కౌన్సిలర్ ఆరోగ్య సిబ్బంది మున్సిపల్ సిబ్బంది మోప్మా సిబ్బంది పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు

చొప్పదండి నియోజకవర్గ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కరీంనగర్,డిసెంబర్03(వుదయం ప్రతినిధి): చొప్పదండి పట్టణం సహా నియోజకవర్గం లోని వివిధ రకాల అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలి అని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సంబంధిత అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ తో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమృత్ పథకం ద్వారా చొప్పదండి నియోజకవర్గంలో నిర్మించనున్న వాటర్ ట్యాంకుల కోసం స్థలం చూపాలని కోరారు. డి.ఎం.ఎఫ్.టి నిధులను మంజూరు చేయించాలని, చొప్పదండి పట్టణంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయించాలని, కొత్తగా మంజూరైన పనులను ప్రారంభించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను పరిశీలించి పూర్తి చేయించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అధికారులు అందరూ సమన్వయం తో పని చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమ్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ విజయలక్ష్మి సాంబయ్య, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొత్తూరి మహేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, కౌన్సిలర్లు కొట్టే అశోక్, పెరుమాండ్ల గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

భూ సేకరణ బహిష్కరించిన రైతులు...

–మా భూములు మాకే కావాలి...

కోరుట్ల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) సూరమ్మ చెరువు కుడి కాలువ నిర్మాణం కోసం గోవిందారంలో ఏర్పాటు చేసిన భూసేకరణ గ్రామసభను బహిష్కరించిన రైతులు కలికోట సూరమ్మ చెరువు కుడికాలువ నిర్మాణం చేయుటకు భూసేకరణ నిమిత్తం వారం రోజుల క్రితం ప్రాథమిక నోటిఫికేషన్ ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది ఇట్టి ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ భూములు ఇచ్చుటకు నిరాకరిస్తూ మంగళవారం రెవెన్యూ అధికారులు నిర్వహించినటువంటి గ్రామ సభను బహిష్కరించి గోవిందారం రెవెన్యూ పరిధిలోని గోవిందారం దేశయిపేట రాజలింగంపేట భూ నిర్వాసిత బాధితులందరూ కలిసి ఇట్టి భూసేకరణ నిలుపు దల చేసి మాకు న్యాయం చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు ఇట్టి భూసేకరణలో పూర్తిగా చిన్న సన్న కారు రైతులు ఉన్నామని మా కుటుంబానికి జీవనాధారం ఈ భూములపై ఆధారపడి ఉందని మా కుటుంబ పోషణ జరగాలంటే ఈ భూములే మాకు ఆధారమని కావున ఇట్టి భూమి ఇచ్చుటకు మేము అంగీకారంగా లేమని తెలియపరుస్తూ గ్రామ సభను బహిష్కరిస్తూ ఎలాంటి సంతకాలు చేయకుండా ఏకవాక్య తీర్మానం చేశారు అనంతరం ఎమ్మార్వో కి బాధితులందరూ కలిసి భూ సేకరణ నిలుపుదల చేస్తూ ప్రాథమిక నోటిఫికేషన్ రద్దు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు ఈ చెరువుల నింపుటకు అవసరమైతే గత ప్రభుత్వం సర్వే చేసిన విధంగా వరద కాలువ పునర్జీవ పథకం కింద ఎత్తిపోతల ద్వారా కథలాపూర్ మండలానికి దుంపేట వరద కాలువ నుండి భీమారం మేడిపల్లి మండలాలకు రంగాపూర్ వరద కాలువ నుండి లిఫ్టు ద్వారా చెరువుల నింపాలని సూచించారు ఈ కార్యక్రమంలో రైతులు బందెల మల్లయ్య ఏనుగు సత్యం రావు గోపు మల్లయ్య ఏనుగు అనంతరెడ్డి కే అంజిరెడ్డి కే గంగారెడ్డి నారాయణరెడ్డి భూమక్క జక్లేటి భూమారావు బండపెల్లి గంగరాజుము ఎండి జమీల్ బందెల మల్లేశం బాల్సాని రవి కోరేపు భూమయ్య కారండ్ల మధుకర్ దొంతి శ్రీనివాస్ నాంచారి రాజేందర్ అన్నాడి జలపతి రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు

పింగిలి కళాశాల, వాసవి హాస్పిటల్స్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్!

హనుమకొండ, డిసెంబర్ 03(వుదయం జిల్లా ప్రతినిధి) : పింగిలి ప్రభుత్వ మహిళా కళాశాల, (అటానమస్) వడ్డేపల్లి, హనుమకొండ హెల్త్ క్లబ్, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ , ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 , మరియు 3 మరియు వాసవి హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ , లెఫ్టినెంట్ బి. చంద్రమౌళి అధ్యక్షత వహించారు. వారు మాట్లాడుతూ, విద్యార్థినులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే బాగా చదివి రాణించగలరని, స్త్రీలు ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే కుటుంబం, సమాజం ఆనందంగా ఉంటుందని వారి యొక్క సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన వాసవి హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం. వాసవి రెడ్డి మాట్లాడుతూ, స్త్రీలలో రక్తహీనత , థైరాయిడ్ , పి సి ఓ ఎస్, అసాధారణ రుతుక్రమం మొదలైన పలు అంశాల పట్ల అవగాహన కలిగించారు. తదనంతరం విద్యార్థినులకు రక్త పరీక్షలు నిర్వహించి, పరీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. జి సుహాసిని, హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ డా. పి. సుభాషిణి, మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ డా . పి. అరుణ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు బి. కవిత, రామా రత్నమాల, డా. వి. మమత, ఐక్యుయేసి కోఆర్డినేటర్ డా. సురేష్ బాబు, అకడమిక్ కో ఆర్డినేటర్ డా. ఎం అరుణ, అధ్యాపకులు డా. టి. మహేష్, డా. జె. లఖాన్ సింగ్, మధు, డా. రేణుక, కే. రాజేశ్వరి, డా. ఆర్. లక్ష్మీకాంతం, డాక్టర్ బి సునీత, డా. ఎం. ప్రశాంతి, ఎన్. ఉదయశ్రీ, జ్యోతిర్మయి, జ్యోతి, డా . శ్రీలత తదితరులు, భోధనేతర సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

విజయోత్సవాల్లో భాగంగా అర్బన్ డే

కరీంనగర్,డిసెంబర్03(వుదయం ప్రతినిధి): ప్రజాపాలన– ప్రజా విజయోత్సవాల్లో భాగంగా కరీంనగర్ నగరపాలిక ఆధ్వర్యంలో మంగళవారం అర్బన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం నుంచి భగత్ నగర్ చౌరస్తా మీదుగా సర్కస్ గ్రౌండ్ వరకు సాగిన 2కే రన్ కార్యక్రమాన్ని జెండా ఊపి నగరపాలిక కమిషనర్ చాహత్ భాజ్ పాయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా అర్బన్ డే నిర్వహించామన్నారు.పట్టణాన్ని శుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకమన్నారు. నగరపాలిక కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కళాకారులు కళాజాత నిర్వహించారు. మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బందికి పెండింగు వేతనాలను వెంటనే విడుదల చేయాలి.

–ఎంపీఓ సునీల్ కుమార్ కు వినతిపత్రం.
–మండల జిపి వర్కర్ల యూనియన్ అధ్యక్షుడు ఎస్కే ఉస్మాన్.

ఖానాపురం డిసెంబర్ 3 వుదయం ప్రతినిధి: మండలంలోని 20 గ్రామ పంచాయతీల పరిధిలో పనిచేస్తున్న గ్రామ పంచాయితీ వర్కర్ల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని మండల గ్రామ పంచాయతీ వర్కర్ల యూనియన్ అధ్యక్షుడు ఎస్కే ఉస్మాన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీఓ సునీల్ కుమార్ కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రంను సిబ్బందితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మండల గ్రామపంచాయతీ వర్కర్ల యూనియన్ అధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిరోజు గ్రామాలను శుభ్రం చేసే సిబ్బందికి గత నాలుగైదు నెలలుగా జీతాలు చెల్లించకుండా పెండింగ్ పెట్టడం ఎంతవరకు సబవని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, ఇప్పటికైనా వెంటనే ప్రభుత్వం మేల్కొని జిపి వర్కర్లకు తక్షణమే పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వర్కర్ల ఉపాధ్యక్షుడు బోడ వీరన్న, జిపి సిబ్బంది గూగులోతు బిక్షపతి, అందె విజయ్ కుమార్, కోడూరి వెంకటమ్మ, యాకూబ్, మోహన్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ...

–ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మేట్ పల్లి డిసెంబర్ 03 (వుదయం విలేఖరి): ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన 15 లక్షల 26వేల రూపాయల విలువగల 61 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంగళవారం లబ్ధిదారులకు అందజేసిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కలపకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

ప్రకాశం అంతిమయాత్రలో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య

పరకాల, డిసెంబర్ 03(వుదయం ప్రతినిధి) : పరకాల పట్టణంలోని 11 వార్డ్ రాంనగర్ లో బొచ్చు ప్రకాశం గుండెపోటుతో మరణించగ మంగళవారం ప్రకాశం పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన టీపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య వెంట కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ మడికొండ సంపత్,పరకాల మాజీ ఎంపీపీ ఒంటెరు రాం మూర్తి,పరకాల మాజీ సర్పంచ్ రూపచందర్ సీనియర్ నాయకులు పాడి ప్రతాపరెడ్డి మాజీ సర్పంచ్ ఆముదలపల్లి మల్లేశం డా. మడికొండ శ్రీను బొచ్చు భాస్కర్, బొచ్చు జితేందర్, బొచ్చు రవి,గొట్టే రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల నాయకులు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

సామాజిక సేవ విభాగంలో బెస్ట్ వాలంటీర్ అవార్డుకు ఎంపికైన మద్దూరు గోవర్ధన్ రెడ్డి

అలంపూర్ డిసెంబర్ 3 సమాజ సేవలో ఉండే ప్రత్యేకమైన రోజు డిసెంబర్ దినోత్సవం సందర్భంగా ప్రోత్సహించాలని చిత్త పోరుమామిళ్ల పట్టణంలో ఆధ్వర్యంలో సామాజిక వాలంటీర్ 2024 (వుదయం ప్రతినిధి): నిత్యం స్వచ్ఛంద సేవకులకు ఒక 5వ తేదీన స్వచ్ఛంద సేవకుల సేవ చేసే వారిని గుర్తించి రవిప్రకాశ్ రెడ్డి కడప జిల్లా మదర్ థెరిస్సా ఫౌండేషన్ సేవకులు అందరికీ బెస్ట్ అవార్డును ప్రధానం చేయనున్నారు. ఇందులో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా రాజోలికి చెందిన మద్దూరు గోవర్ధన్ రెడ్డి అనే వ్యక్తిని ఎంపిక చేసి అవార్డు ప్రధానం చేయనున్నారు.

శ్రీకాంతాచారి త్యాగం చిరస్మరణీయం

కోదాడ టౌన్ డిసెంబర్ 3(వుదయం): తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు శ్రీకాంతాచారి చేసిన ప్రాణ త్యాగం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని సీనియర్ నాయకులు పైడిమరి సత్యబాబు, పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్ అన్నారు. మంగళవారం శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా కోదాడ పట్టణంలో ప్రధాన రహదారిపై ఉన్న శ్రీకాంతాచారి విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కోసం శ్రీకాంతాచారి ప్రాణత్యాగం, కేసీఆర్ దీక్ష, తెలంగాణ వాదుల పోరాటాలు ఏకం కావడం వలనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయింది అన్నారు. శ్రీకాంతాచారి పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్, పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ పయిడిమర్రి సత్యబాబు, కౌన్సిలర్లు మామిడి రామారావు, మేదర లలిత, మహిళా నాయకురాలు పిట్టల భాగ్యమ్మ, సంగిశెట్టి గోపాల్, కర్ల సుందర్ బాబు, ఎం.డి.ఇమ్రాన్ ఖాన్, కాసాని మల్లయ్య గౌడ్, చలిగంటి వెంకట్,చింతల లింగయ్య, షేక్ ఖాజా, 26వ వార్డు ఇంఛార్జ్ మహ్మద్ షాకీర్, షేక్ అబ్బుబకర్, షేక్ ఆరిఫ్, జానీఆర్ట్స్, గొర్రె రాజేష్, గంధం శ్రీను, నరమనేని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సామాజిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనికి...

–జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

మెట్ పల్లి డిసెంబర్ 03 (వుదయం విలేఖరి) మంగళవారం మెట్ పల్లి పట్టణం లోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు మెట్ పల్లి పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఈ సందర్భంగా ఓపి సేవలు ఆన్ లైన్ రిజిస్టర్లను జిల్లా కలెక్టర్ డి సత్య ప్రసాద్ పరిశీలించారు ఆసుపత్రిలో ప్రసూతి సేవలను వైద్య సేవలను మెరుగు పరచాలని డాక్టర్లు సమయపాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు రోజుకు ఎన్ని ఓపి లను చూస్తున్నారు ఎంతమంది డెలివరీలు అయ్యారని ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీలను పెంచుటకు గర్భిణులను ప్రోత్సహించాలని డాక్టర్లకు సూచించారు ఆసుపత్రిలో పేషెంట్లకు నాణ్యమైన ఆహారాన్ని త్రాగునీరు అందిస్తున్నారా లేదా లేని యెడల వెంటనే పేషెంట్లకు అందించుటకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఆసుపత్రిలో శుభ్రమైన త్రాగునీరు సరఫరా చేసే విధంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు పేషెంట్ లను కలిసి వారి ఆరోగ్య వివరాలు హాస్పిటల్ సిబ్బంది వ్యవహరించే తీరును అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆసుపత్రి భవనానికి కలర్స్ మరమ్మత్తులు చేయించాలని అధికారులకు సూచించారు ఈకార్యక్రమంలో మెట్పల్లి ఆర్డీఓ శ్రీనివాస్ ఎమ్మార్వో రామకృష్ణ హాస్పిటల్ సూపరెండెంట్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

విద్యుత్ ఉచ్చులు బిగిస్తే కఠిన చర్యలు

–జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 03(వుదయం ప్రతినిధి): జిల్లాలోనీ అడవులల్లో వన్య ప్రాణుల కోసం, పంట పొలాల రక్షణ నెపంతో పంట చుట్టూ విద్యుత్తు వైర్లు అమర్చితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. విద్యుత్ ఉచ్చుల వల్ల మనుషులకు జంతువులకు ప్రమాదాలు సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. కొందరు వ్యక్తులు తమ పంట పొలాలకు రక్షణ నిమిత్తం మరియు మరి కొంత మంది వన్యప్రాణులను వేటాడుట కొరకు కరెంట్ తీగలను ఉచ్చులుగా అమరుస్తున్నారని, దీంతో గతంలో కాటారం అటవీ ప్రాంతంలో గ్రేహౌండ్స్ బలగాలు కూంబింగ్ నిర్వహిస్తుండగా గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ ఆడే ప్రవీణ్ చనిపోయారని, 4 రోజుల క్రితం భూపాలపల్లి మండలం నేరేడుపల్లి గ్రామ శివారులో తన వ్యవసాయ భూమి వద్దకు వెళుతుండగా అడవి పందుల కోసం పెట్టిన విద్యుత్ తీగల వల్ల అదే గ్రామానికి చెందిన మేకల రవి చనిపోయరని, జిల్లాలో ఇటువంటి ఘటనలు జరిగిన నేపథ్యంలో రైతులు పంట రక్షణ కొరకు తమ పొలాల వద్ద కరెంట్ తీగలు పెట్టకూడదని, దీని కొరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని తెలియచేసారు. ఇక మీదట ఎవరైనా విద్యుత్ తీగలు అమర్చితే, ఉపేక్షించేది లేదని, నిందితులపై కేసులు నమోదు చేయడంతో పాటు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఎవరైనా కరెంటు వైర్లతో ఉచ్చులు అమర్చితే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

అవినీతి రహిత సమాజం కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలి

–జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 03(వుదయం ప్రతినిధి): అవినీతి రహిత సమాజం కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో అవినీతిని నిర్మూలిద్దాం దేశాన్ని అభివృద్ధి చేద్దాం అనే నినాదంతో అవినీతి నిరోధక శాఖ రూపొందించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లంచం ఇవ్వకండి –అవినీతి నివారణకు మద్దతు ఇవ్వండని జిల్లా కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు. లంచం ఇవ్వవొద్దని, ఎవరైనా లంచం అడిగిన పక్షంలో అవినీతి నిరోధక శాఖ అధికారులకు వెంటనే సమాచారం అందించాలని సూచించారు. అవినీతి రహిత సమాజానికి, అవినీతి అంతం ప్రతి పౌరుడు బాధ్యతని అన్నారు. అవినీతి నిర్మూలనలో భాగంగా 3వ తేది నుండి వారం రోజుల పాటు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, రద్దీ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కొరకు కరపత్రాలు అంటిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా లంచం అడిగిన సందర్భంలో ఎలాంటి సందేహం లేకుండా నిష్పక్షపాతంగా తక్షణమే స్పందించి అవినీతి నిరోధక శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. లంచం ఇవ్వడం, తీసుకోవడం రెండూ నేరమేనని తెలిపారు. లంచం అడిగితే అవినీతి నిరోధక శాఖ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. టోల్ ఫ్రీ నంబర్ 1064 తో పాటు ఈ దిగువ తెలిపిన నంబర్లు కు ఏ సమయంలో నైనా కాల్ చేయాలని ఆయన సూచించారు.రాష్ట్ర ప్రధాన కార్యాలయం, హైదరాబాద్ ఫోన్: 9154388989, 040-23251555 వాట్సప్: 9440446106 వరంగల్ రేంజ్:ఫోన్: 9154388912, 0870-2577510 నెంబర్ లకు సంప్రదించాలని అని కొరకు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,
అవినీతి నిరోధక శాఖ సిఐ రాజు, జిల్లా అధికారులు డిఆర్డీఓ నరేష్,అవినాష్, విజయ భాస్కర్, సంజీవరావు, శ్రీనివాస్, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకాంతచారి 15వ వర్ధంతి వేడుకలు

వెల్దండ డిసెంబర్ 3 (వుద యం ప్రతినిధి)తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలిప్రాణత్యాగం చేసిన కానోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి వేడుకలు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ శ్రీకాంత్ చారి తొలి ప్రాణ త్యాగమే రాష్ట్ర ఏర్పాటుకు పునాది పడిందని తెలిపారు. రాష్ట్రం కోసం తన నిండు ప్రాణాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి శ్రీకాంత్ చారి అని తెలిపారు. అలాంటి త్యాగమూర్తి కి ఏమిచ్చినా రుణం తీర్చుకోలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నిరంజన్ మాజీ ఎంపీటీసీ లింగం మండల నాయకులు ప్రసాద్ శ్రీనివాస్ ఆర్కే గౌడ్ హనుమంతు గంగాధర్ నారాయణ శేఖరు రవి సైదులు పాల్గొన్నారు

కనీస వేతన చట్టం అమలుకు కృషి

-పట్టభద్రులకు భాసటగా ఉంటా
-గ్రంధాలయాలను బలోపేతం చేస్తా
-పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్పోర్స్ నరేందర్ రెడ్డి

జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 03 (వుదయం): రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు మినిమమ్ బేసిక్ శాలరీ కనీస వేతన చట్టం అమలుకు కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్పోర్స్ నరేందర్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం జగిత్యాల జిల్లా లోని సారంగాపూర్, భీర్ పూర్ మండలాల్లో పలువురు పట్టభద్రులను కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు తెలుపాలని కొరారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజారిటీ తో గెలిపిస్తే నిరుద్యోగ నిర్మూలనకు కృషి చేస్తానని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రంధాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

ప్రైవేట్ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు నగదు రహిత వైద్య సేవల అమలుతో పాటు, హెల్త్ కార్డులుజారికి కృషి చేస్తానని తెలిపారు. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు స్కాలర్షిప్ బకాయిలు రాక ఇబ్బందులు ఎదురుకుంటున్నారని వారికీ పెండింగ్ బకాయిలు ప్రభుత్వం నుండి ఇప్పించెందుకు కృషి చేస్తానన్నారు... కేజీబీవి లలో పని చేస్తున్న కాంట్రాక్టు టీచర్లకు తమకు ఉద్యోగ భద్రత లేదని, వారు వాపోతున్నారని, వారికీ ఏంటి ఎస్ అమలుతో పాటు టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. విద్య రంగం నుండి వచ్చిన తనకు, ఉద్యోగ, ఉపాధ్యాయుల, పట్టభద్రుల సమస్యలపై పూర్తిగా అవగాహనా ఉందని... వారి సమస్యల పరిష్కారం కోసం చిత్త శుద్ధి తో పని చేస్తానని హామీ ఇచ్చారు.

రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మొదటి ప్రధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని వేడుకొన్నారు. ఓటు నమోదు కు డిసెంబర్ 9 వరకు ఎన్నికల కమీషన్ అవకాశం కల్పించిందని ప్రతి ఒక్క పట్ట బద్రుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.

జగిత్యాల నియోజకవర్గ పాస్టర్స్ కమిటీ అధ్యక్షులుగా సెల్వాన్

-అసోసియేషన్ చైర్మన్ గా జీవరత్నం

జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 03(వుదయం):
జగిత్యాల నియోజకవర్గ పాస్టర్స్ ,ఇవాంజలిస్టుల వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్నీ సభ్యులు మంగళవారం ఎనుకున్నారు. జగిత్యాల సిఎస్ఐ కమ్యూనిటీ హాల్ లో ఓటింగ్ నిర్వహించి ఎన్నుకున్నట్లు పాస్టర్ తిమోతి జయరాజు తెలిపారు.

అసోసియేషన్ కి చైర్మన్ గా డాక్టర్ జివరత్నం వ్యవహరిస్తారని ఆయన తెలిపారు.జగిత్యాల నియోజకవర్గం అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడిగా సెల్వాన్,ప్రధాన కార్యదర్శి గా కాళేబు,ఉపాధ్యక్షులు గా జోసెఫ్,జయింట్ సెక్రటరీ రాకేష్, కోశాధికారిగా సంతోష్,ఆర్గనైజింగ్ సెక్రటరీ సమూయేలు,కమిటీ సభ్యులు అబ్రాహాము, హానోకు, పౌలు,జొనా,రాజ్ కుమార్ లు ఎన్నికయ్యారు.. చీఫ్ అడ్వైజర్స్ గా మోషే,సంజీవ్,స్వామి లు ఎన్నికైనట్లు తెలిపారు.నూతనంగా ఎన్నికైన నాయకులకు అసోసియేషన్ నాయకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గంలోనీ జగిత్యాల అర్బన్,రూరల్, బీర్పూర్,సారంగాపూర్,రాయికల్ పాస్టర్స్, ఇవాంజలిస్టులు పాల్గొన్నారు.

ప్రజల హృదయాల్లో నిలిచిన నాయకుడు మాదాసి ఎర్ర సాంబయ్య

-యువత ఎర్ర సాంబయ్యను ఆదర్శంగా తీసుకోవాలి!
-జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ!
-ఎర్ర సాంబయ్య కు సంబంధించిన పుస్తక ఆవిష్కరణ!

హనుమకొండ, డిసెంబర్ 03(వుదయం జిల్లా ప్రతినిధి): భౌతికంగా లేకపోయినా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా గూడుకట్టుకొని ఉన్న నిజమైన ప్రజానాయకుడు మాదాసి ఎర్ర సాంబయ్య అని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ హనుమకొండ జిల్లా చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అన్నారు. మంగళవారం హనుమకొండలో ప్రముఖ న్యాయవాది,అసైన్డ్ భూమి సమితి(ఏబిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ తో కలిసి ఎర్ర సాంబయ్య జీవిత చరిత్రకు సంబంధించిన ప్రజానాయకుడు పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు మండలం నాగయ్య పల్లె గ్రామ మొదటి ఉప సర్పంచ్ గా, వార్డు మెంబర్ గా,విద్యా కమిటీ చైర్మన్ గా,గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా, ఇందిరమ్మ కమిటీ చైర్మన్ గా, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా వివిధ హోదాల్లో పనిచేసి పేదలకు ఇల్లు కట్టించి, గ్రామంలో రోడ్లు వేయించి, త్రాగునీటి బావిని మంజూరు చేయించి, గ్రామ అభివృద్ధికి బాటలు వేశాడని,ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలోనే ఆయన కుమారుడు డిబీఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ పయనిస్తూ ప్రజా సమస్యలపై పోరాటం చేయడం అభినందనీయం అన్నారు. నేటి యువత మాదాసి ఎర్ర సాంబయ్యను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది అసైన్డ్ సమితి (ఏబిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ నాయకులు మహేష్ ప్రియాంక రజినీ తదితరులు పాల్గొన్నారు.

బాధిత మహిళలకు,చిన్న పిల్లలకు భరోసా సెంటర్ ద్వారా సత్వర సేవలు అందించాలి.

-భరోసా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్
-బాధిత మహిళలకు,చిన్న పిల్లలకు భరోసా సెంటర్ ద్వారా సత్వర సేవలు అందించాలి అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ అన్నారు.

మంగళవారం పట్టణ కేంద్రంలోని భరోసా సెంటర్ ని సందర్శించి లైంగిక, భౌతిక దాడులకు గురైన బాధితులకు భరోసా సెంటర్ లో కల్పించే న్యాయ సలహాలు,సైకలాజికల్ కౌన్సెలింగ్, వైద్య పరంగా తీసుకుంటున్న చర్యలు,మహిళల వేధింపులపై నమోదు అవుతున్న కేసుల వివరాలు తదితర విషయాలు అడిగి తెలుసుకొని,భరోసా సెంటర్ అందిస్తున్న సేవలు,పరిసరాలను ఎస్పీ పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...పోలీస్ శాఖ మహిళల రక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని మహిళలకు ఎలాంటి ఆపద వచ్చిన వెంటనే స్పందిస్తూ పోలీస్ శాఖ రక్షణ కల్పిస్తుందని అన్నారు. మహిళలను, చిన్నపిల్లలను వేధిస్తే చర్యలు తప్పవు అన్నారు.లైంగిక దాడులకు గురైన బాధితులకు సత్వర సేవలు అందించాల్సిన బాధ్యత భరోసా కేంద్రం పై ఉందని,లైంగిక దాడులకు గురైన బాధితులకు భరోసా కల్పిండంతో పాటు వారికి పూర్తి సహాయ సహకారాలను అందించాలని, జిల్లాలో ఎక్కడైనా పోక్సో మరియు అత్యాచారం కేసులు జరగగానే సంబంధిత బాధితులను నేరుగా భరోసా సెంటర్ కు సంబంధిత అధికారులు తీసుకొని రాగానే చట్ట ప్రకారం వారికి అందించవలసిన సూచనలు సలహాలు తక్షణమే అందించాలని భరోసా సిబ్బందికి సూచించారు.పోక్సో మరియు అత్యాచార కేసుల్లో బాధితులకు త్వరగా కాంపెన్సేషన్ ఇప్పించడానికి వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు.భరోసా సెంటర్ సేవల గురించి జిల్లాలో విద్యార్థులకు, మహిళలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించలని భరోసా సెంటర్ సిబ్బందికి సూచించారు.

ఎస్పీ వెంట సీసీ రంజిత్ రెడ్డి, భరోసా సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను నేర్పించాలి

-ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో అధర్శ మాడల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ
-జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 03(వుదయం):
పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యను నేర్పించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండలంలోని అధర్శ మాడల్ స్కూల్ ను డిఈఓ తో కలిసి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలను మొత్తం సందర్శించి విద్యార్థుల స్థితిగతులను, వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యా ప్రమాణాలు, మౌళిక సదుపాయాల తీరును కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. క్లాస్ రూమ్ లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు అని కలెక్టర్ ఆరా తీశారు. అదే విధంగా ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని కలెక్టర్ హాజరు పట్టికను పరిశీలించారు. పాఠశాలలోని ప్రతీ విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించాలని, సర్కారు బడుల్లో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, భావి తరాలకు అవసరమైన విద్యా బోధన చేయడం జరుగుతున్నదని తెలిపారు. ఇందులో

కళాభారతిని పునః ప్రారంభం చేసిన మేయర్.

కరీంనగర్ టౌన్ డిసెంబర్ 03 (వుదయం) కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలో నూతనంగా అధునీకరించిన కళాభారతి ని మంగళవారం రోజు కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ తో కలిసి నగర మేయర్ యాదగిరి సునీల్ రావు పుణ: ప్రారంభం చేశారు. కళాభారతి లో కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సంధర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ మున్సిపల్ ఆవరణలో ఉన్న కళాభారతిని అధునీకరించి సంస్కృతిక కళలు, కార్యక్రమాలు జరిగేలా మళ్లీ కళాభారతికి పుర్వవైభవం రావడం చాలా సంతోషకరం అన్నారు. కలెక్టర్ పమేలా సత్పతి గారు ప్రత్యేక చొరవ తీస్కొని కళాభారతి అధునీకరించి త్వరగా అందుబాటులోకి తీసుకురావడంతో వారికి, దీని కోసం కృషి చేసిన కమీషనర్ కి, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కరీంనగర్ నడి మద్యలో బస్టాండ్ సమీపంలో నాలుగు వందల సీటింగ్ కెపాసిటీ, అధునాతన స్టేజ్ డయాస్ ఏర్పాటు చేయడం, మహిళల కోసం ప్రత్యేక విశ్రాంతి గది, మరుగు దొడ్లు, చక్కటి సౌండ్ సిస్టమ్, పార్కింగ్, గ్రీనరీ ఏర్పాటు లాంటి సౌకర్యాలు కల్పించారని తెలిపారు. అధునీకరించిన కళాభారతి కళాకారుల్లో నూతన ఉత్సహాం అందింస్తుందని తెలిపారు. కళాభారతిని తగిన కండీషన్స్ పెట్టుకొని నిర్వాహణ బాధ్యతలు చూడాలని కమీషనర్ ను కోరారు. కరీంనగర్ జిల్లాలోని కవులు, కళాకారులు, స్వచ్ఛంద సంస్థలు ఎవరైన సంస్కృతిక కార్యక్రమాల కోసం దీన్ని నిర్ణిత రుసుము చెల్లించి సద్వినియోగము చేస్కోవాలని అన్నారు. కరీంనగర్ జిల్లా అంటేనే కళలకు పెట్టిన పేరు అని రాబోయే రోజుల్లో కళాభారతి వేదికగా చాలా కార్యక్రమాలు జరగాలని నగర ప్రజలను ఆనంద పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

కరీంనగర్ నగరపాలక సంస్థ ఆద్వర్యంలో ఘనంగా ప్రజా పాలన విజయోత్సవాలు

కరీంనగర్ టౌన్ డిసెంబర్ 03 (వుదయం) కరీంనగర్ నగరపాలక సంస్థ లో ప్రజా పాలన విజయోత్సవాలను విజయవంతంగా కొనసాగిస్తున్నామని నగరపాలక సంస్థ కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం అవుతున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలకు పిలుపు నిచ్చింది. డిసెంబర్ 1 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు జిల్లాల వారిగా వివిధ అభివృద్ధి, సంక్షేమ, క్రీడా సంస్కృతిక కార్యక్రమాలతో విజయోత్సవాలు చెపట్టాలని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రకారం నగరపాలక సంస్థ లో ప్రజా పాలన విజయోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మంగళవారం రోజు నగరపాలక సంస్థ ఆద్వర్యంలో ఉదయం భారీ ప్రజా పాలన విజయోత్స ర్యాలీ జరిగింది. ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమాల్లో నగరపాలక సంస్థ కమీషనర్ ముఖ్య అతిథిగా పాల్గొని అధికారులు, ఉద్యోగులతో కలిసి జెండా ఊపీ ర్యాలీని ప్రారంభించారు. స్థానిక అంభేద్కర్ స్టేడియం నుండి తెలంగాణ చౌక్ జ్యోతిబా పూలే గ్రౌండ్ వరకు భ్యారీ రాలీ చేశారు. అనంతరం నగరపాలక సంస్థ పరిదిలో ఎస్ హెచ్ జీ మహిళలు మరియు పారిశుధ్య కార్మికుల కొసం హెల్త్ క్యాంపును కమీషనర్ ప్రారంభం చేశారు. మరో వైపు మెప్మా ఆద్వర్యంలో ఇంధిరా మహిళా శక్తి కార్యక్రమంలో నగరంలోని బస్టాండ్ వెనుక భాగంలో పలువురు కార్పోరేటర్లు, అధికారులతో కలిసి సమైఖ్యా సంఘాల మహిళలతో ఏర్పాటు చేసిన పండ్లు నిలువ చేసే కోల్డ్ స్టోరేజీ సెంటర్ ను ప్రారంభించారు. అనంతరం పండ్ల స్టోరేజీని పరిశీలించారు. నగరంలోని 33 వ డివిజన్ భగత్ నగర్ పెద్దమ్మ దేవాలయం వద్ద మహిళ సమైక్య సంఘాల సౌజన్యంతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్, బ్యూటీ పార్లర్, కిరాణం షాపులను ప్రారంభం చేశారు. కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ శిక్షణ పై పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరో వైపు శాతవాహన యూనివర్సిటీలో ఇంధిరా మహిళా కార్యక్రమంలో భాగంగా మహిళా శక్తి క్యాంటిన్ ను ప్రారంభించారు. అనంతరం నగరపాలక సంస్థ ఆవరణలో మహిళా సమాఖ్య సంఘాల ద్వారా మహిళా శక్తి స్టాల్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళ సంఘాలు ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను పరిశీలించారు. అనంతరం కళాభారతి లో మెప్మా ఆద్వర్యంలో మహిళా సమాఖ్య సంఘాలు, స్ట్రీట్ వెండర్ గ్రూపులకు వివిధ బ్యాంకుల ద్వారా పొందే 22.25 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కులను పంపిణీ చేశారు. మరో వైపు నూతనంగా పుణ ప్రారంభం చేసిన కళాభారతి లో ఎస్ హెచ్ జీ మహిళలతో ఏర్పాటు చేసిన వివిధ సంస్కృతిక కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ తో కలిసి కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా హాజరయ్యారై కార్యక్రమాలను వీక్షించారు. కళాభారతి లో చేపట్టిన కళాకారుల ఆటా పాటలు, వివిధ సంస్కృతి కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన విజయోత్సవాలను 9 రోజుల పాటు విజయవంతంగా నిర్వహించాలన్నారు. ప్రతి రోజు పలు కార్యక్రమాలను నగరపాలక సంస్థ ఆద్వర్యంలో చేపట్టి విజయోత్సవాలు చేయాలని పిలుపు నిచ్చారు.

దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి

-దివ్యాంగుల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ ను సన్మానించిన జిల్లా అధికారులు

ఎండపల్లి డిసెంబర్ 3 (వుదయం విలేఖరి): దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తానని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల వర్కింగ్ ప్రెసిడెంట్ నులిగొండ భాస్కర్ పేర్కొన్నారు. మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం అని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన భాస్కర్ ను జిల్లా న్యాయమూర్తి ప్రసాద్ అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి జిల్లా సంక్షేమ శాఖ అధికారి భువనగిరి నరేష్ జిల్లా గ్రామీణ అభివృద్ధి క్రీడ సంక్షేమ అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సన్మానం తన బాధ్యతను మరింత పెంచిందని దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ముత్తినేని వీరయ్య, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల సహకారంతో దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా దివ్యాంగుల ప్రతినిధులు అజీజ్ , లంక దాసరి శ్రీనివాస్, అస్గర్ ఖాన్, తాండ్ర రాజయ్య, బెత్తపు లక్ష్మీ రాజం,తదితరులు పాల్గొన్నారు

మానవ తప్పిదాలతోనే అగ్ని ప్రమాదాలు

-అటవీ ప్రమాదాలతో జీవపరిణామ వ్యవస్థకు భంగం
-కొత్తగూడ రేంజ్ అధికారి వజహత్

కొత్తగూడ డిసెంబర్ 03(వుదయం ప్రతినిధి): మానవ తప్పిదాలతోనే అటవీ ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, దీంతో జీవపరిణామ వ్యవస్థకు భంగం కలిగే ప్రమాదం ఉన్నదని కొత్తగూడ ఎఫ్ఆర్ఓ వజహత్ పేర్కొన్నారు. అగ్నిప్రమాదాలు-నివారణ చర్యలు-వినియోగించే పరికరాలు' అనే అంశంపై మంగళవారం నాడు మూస్మి,కర్నగండి,రంగప్ప గూడెం ,పుణుగోడ్ల, గ్రామాలలో బీట్ ఆఫీసర్లు నరేష్,రవి కుమార్,రమేష్ లా ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ వజహత్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలతో కర్బన ఉద్గారాలు గాలిలో కలిసి మార్పులు చోటుచేసుకుంటాయని పేర్కొన్నారు. అటవీ ప్రాంతంలో అగ్ని ప్రమాదాలు నివారణకు కట్టుదిట్ట చర్యలు చేపట్టినట్లు, అటవీ ప్రమాదాల నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగ్యస్వాములు కావాలని ఆయన కోరారు.

అడవుల్లో అగ్ని ప్రమాదాలు చెలరేగితే చెట్లకు, వన్యప్రాణులకు ముప్పు ఉంటుందని, ఎఫ్ఆర్ఓ అన్నారు. అడవుల్లో నిప్పు పెట్టడం వల్ల చెట్లు, వన్యప్రాణులు చనిపోయే ప్రమాదం ఉందని, వాటికి దూరంగా ఉండాలన్నారు. అడవులలోకి వెళ్ళినప్పుడు చుట్టాలు సిగరెట్ బీడీ అగ్గిపెట్టెలు వాడకూడదన్నారు. వాటిని అటవీలో నిషేధించామన్నారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు రమేష్,రవి కుమార్,నరేష్,రమేష్ లు తదితరులు పాల్గొన్నారు..

అవినీతి రహిత జిల్లా గా మార్చేందుకు సహకరించాలి...

వరంగల్ వెస్ట్ డిసెంబర్ 03 (వుదయం విలేఖరి): అవినీతిని తరిమేద్దాం దేశాభ్యుదయానికి పునాదులు వేద్దాం. ఎవరైనా లంచం అడిగితే ఇవ్వకండి-ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా మీ పని చేయుటకు లంచం అడిగితే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 సంప్రదించండి అంటూ, జిల్లాను అవినీతి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ అవినీతి నిరోధక శాఖకు సహకరించాలని ఏసీబీ వారోత్సవాల్లో భాగంగా ఏసీబీ వారి కరపత్రము, పోస్టర్స్ విడుధల చేస్తూ వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీమతి %ణతీ%. సత్య శారద %ఖూూ% గారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ వరంగల్ రేంజ్ డిఎస్పి సాంబయ్య , ఇన్స్పెక్టర్ రాజు పాల్గొన్నారు.

సబ్ మార్కెట్ గోదాం కొరకు స్థల పరిశీలన

నిజాంసాగర్, డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి),: మహమ్మద్ నగర్ మండలంలోని కోమలంచ, మహమ్మద్ నగర్ గ్రామాలలో సబ్ మార్కెట్ గోదాం కొరకు మంగళవారం పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు మండల తహసిల్దార్ సవాయిసింగ్ ఆధ్వర్యంలో స్థల పరిశీలన చేశారు. ఈ గోదాం నిర్మాణం పూర్తి అయితే స్థానిక రైతులకు సౌకర్యంగా ఉంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు అని, 66 మోసాలు చేసి ఏడాది పాలన పూర్తి అయినది

-జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి

అలంపూర్ డిసెంబర్ 3 (వుదయం ప్రతినిధి): 2023 ఎన్నికల్లో 6 గ్యారెంటిలు, 66 మోసాలు పేరుతో గద్దెనెక్కి ఏ ఒక్క గ్యారెంటీ పూర్తిగా అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండ గడుతూ మంగళవారం శాంతినగర్ పట్టణంలో పెద్ద ఎత్తున బైకు ర్యాలీ నిర్వహించడం జరిగిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి అన్నారు. అనంతరం వాసవి కన్యకా పరమేశ్వరి కల్యాణ మండపంలో జరిగిన సమావేశంనకు ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసారని అందులో భాగంగా మహాలక్ష్మి, గృహ జ్యోతి, గ్యాస్ సబ్సిడీ పేరుతో మహిళలను, రైతు బంధు పేరిట, వడ్లకు బోనస్ పేరిట, కౌలు రైతులకు రైతు బంధు అంటూ తెలంగాణ రైతులను నట్టేటముంచేశాడు. 4,000 పింఛను అంటూ వృద్దులకు,6000 వేల పింఛన్ అంటూ వికలాంగులకు మోసం చేశాడు. హామీల అమలు చేయకపోగా తెలంగాణ రాష్ట్రంను అప్పులపాలు చేసిన రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రనికి ముఖ్యమంత్రిగా అనర్హుడు అంటూ జిల్లా అధ్యక్షుడు కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలకు గత ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి నిర్లక్ష్యం చేసింది అవి కూడా పూర్తి చేయాలనే ఆలోచన ప్రభుత్వం చేయట్లేదని దుయ్యబట్టారు.

అలంపూర్ నియోజకవర్గం లో ఆర్డీఎస్ చివరి ఆయకట్టుకు నీరు ఇస్తాము అని ఇప్పటివరకు నెరవేర్చలేదు. బోయలను ఎస్టీ జాబితాలో చేర్చుట, మల్లమ్మ కుంట, జులకల్, వల్లూరు నీటి బండాగారం పూర్తి చేస్తాము అని ఇచ్చిన హామీ,అయిజ లో డిగ్రీ కాలేజీ, అయిజ బాలికల జూనియర్ కాలేజీ, అలంపూర్ క్రాస్ రోడ్ లో బస్సుడిపో, అయిజ లో బీసీ బాలికల పోస్ట్ మెట్రిక్, జిల్లాలో రహదారులు ఆధునికరణ ఇలా ఒక్క హామీ కూడా నెరవేరలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజగోపాల్, జిల్లా ఉప అధ్యక్షులు కెకె రెడ్డి, మధుసుధన్ గౌడ్, రాష్ట్ర బిజెవైఎమ్ ఉప అధ్యక్షులు రాజ శేఖర్ షర్మ, ఈశ్వర్, నాగ మల్లయ్య, నాగేశ్వర్ రెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు, నరసింహులు, రామకృష్ణ, సంజీవ రెడ్డి, గోపాలకృష్ణ, నర్సింహాయ్యశెట్టి, మురళి, జగన్ మోహన్ రెడ్డి, పిడుగు వెంకటేష్, నాగ మద్దిలేటి, జగదీశ్వర్ రెడ్డి, అబ్దుల్లా, మండలం నాయకులు పాల్గొన్నారు.

పేరుకే 24 గంటల ఆసుపత్రి... రోగులకు తప్పని ఇబ్బందులు

మెదక్, (2024 డిసెంబర్ 03 వుదయం ప్రతినిధి : రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం మెదక్ జిల్లా భారతీయ పార్టీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 18 మందు వైద్య సిబ్బందికి గాను కేవలం ముగ్గురు నలుగురు వైద్యుల సేవలందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్, సర్జన్, డెంటల్ వైద్యులు అందుబాటులో లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు, మెదక్ జిల్లా బిజెపి పార్టీ ఇంచార్జ్ పంజా విజయ్ కుమార్, రామాయంపేట పట్టణ బిజెపి పార్టీ అధ్యక్షుడు, బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, శంకర్ గౌడ్, నరేందర్, దిలీప్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చదువుకోవాలంటే నడవాల్సిందే... - బస్సు సౌకర్యం లేక విద్యార్థుల అవస్థలు - కిలోమీటర్ల మేర నడవాల్సిన పరిస్థితి - గంటల తరబడి రోడ్లపై నిరీక్షణ

మెదక్, (2024 డిసెంబర్ 03 వుదయం ప్రతినిధి : సర్కారు పాఠశాలలపై ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తోంది. మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్ కు బస్సు సౌకర్యాలు నిలిపివేయడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ... గతంలో బస్సు సౌకర్యం ఉండేదని ప్రస్తుతం బస్సు సౌకర్యమే లేకపోవడంతో కిలోమీటర్ల మేర నడవాల్సిన పరిస్థితి నెలకొన్నది అని విద్యార్థులు అంటున్నారు.

గతంలో వచ్చిన బస్సు ఇప్పుడు రాకపోవడం ఏంటని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. మౌలిక వసతుల కల్పన దేవుడెరుగు.. విద్యార్థులకు ప్రధానమైన రవాణా సౌకర్యం కల్పించడంలో ఘోరంగా విఫలమవుతున్నది. చదువుకునేందుకు గ్రామాలు, మండల కేంద్రాలు, పట్టణాల నుంచి తగినన్ని బస్సులు లేక స్టూడెంట్స్ పడరాని పాట్లు పడుతున్నారు. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతున్నదనే వాదన వినిపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మోడల్ స్కూల్ కు బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థులు చేస్తున్నారు.

మీడియా సమావేశం నిర్వహించిన కాంగ్రెస్ నేతలు

మెదక్, (2024 డిసెంబర్ 03 వుదయం ప్రతినిధి : నార్సింగ్ మండల కేంద్రంలో మంగళవారం మెదక్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగార్ల గోవర్ధన్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆదివారం రామాయంపేట పట్టణంలో బిజెపి నేతలు నిర్వహించిన మీడియా సమావేశాన్ని ఖండిస్తూ నార్సింగ్ మండల కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగిందని వారు అన్నారు. బిజెపి నేతలు అసత్య ఆరోపణలు మానుకోవాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి కేవలం సంవత్సరం పూర్తయిందని, ఎమ్మెల్యే కాక ముందు నుంచి ఎమ్మెస్ శస్వో ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి శివ కార్యక్రమాలు నిర్వహించమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాజేష్, చందు, రాజాసింగ్, సుధాకర్, రవీందర్ తదితర కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు

డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ జయంతి వేడుకలు

అలంపూర్ డిసెంబర్ 3 (వుదయం ప్రతినిధి) జూలేకల్ గ్రామంలో డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ జయంతి వేడుకలు, శ్రీకాంతాచారి వర్ధంతిని జులేకల్ గ్రామ యువత ఘనంగా నిర్వహించారు. భారతదేశానికి మూడుసార్లు రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన ఘనత, హిందూ కోడు బిల్లు విషయమై కేంద్రమంత్రిమండలితో విభేదించి పున పరిశీలనకై వెనక్కి పంపాడని, హిందీని జాతీయ భాషగా రూపొందించుటకు కృషి చేశాడని అలాగే భారతరత్న అవార్డు పొందిన మొదటి రాష్ట్రపతి అని, అలాగే మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంత్ ఆచారి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గోపాల్, శేఖర్, భాస్కర్, అంజి, వెంకట్, ఓబులేష్, మధు, చంద్ర, బీచుపల్లి, రవి, వెంకటేష్,అశోక్, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది

మెదక్, (2024 డిసెంబర్ 03 వుదయం ప్రతినిధి : నార్సింగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి మురళీ మోహన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ సివిల్స్ లో ఆల్ ఇండియా మొదటి ర్యాంకర్ దివ్యాంగురాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సుజాత, విజయ, సౌజన్య, ఫిజియోథెరపీ డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి ధర్మపురిలో పారిశుధ్య కార్మికులకు వైద్య శిబిరం.

ధర్మపురి,డిసెంబర్ 03(వుదయం విలేఖరి):పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని,కార్మికులు ఆరోగ్యం పై ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకోవాలని జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ అన్నారు. మంగళ వారం ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా ధర్మపురి పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పారిశుధ్య కార్మికులకు, మునిసిపల్ కార్యాలయ సిబ్బంది కి, వైద్య పరీక్షలు బి.పి,షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు అందించారు.ఈ సంధర్భంగా జిల్లా ఉప వైద్య అధికారి డాక్టర్ నీలారపు శ్రీనివాస్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు విధినిర్వ హణలో, దుమ్ము, ధూళితో శ్వాసకోశ వ్యాధులు,చలికాలం లో అలర్జీ,దగ్గు, జలుబు,జ్వరము, చర్మవ్యాధులకు, గురయ్యే అవకాశం ఉందని అన్నారు. కార్మికులకి మాస్క్ లు, గ్లౌజులు, ఫుల్ లెంత్ షూ అందుకు అనుగుణంగా సిబ్బంది కి సానిటరి కిట్లను, పరికరాల ను మరియు యూనిఫాం ను, కమిషనర్, జిల్లా ఉప వైద్య అధికారి డాక్టర్ నీలారపు శ్రీనివాస్,ధర్మపురి మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు ఇందారపు రామయ్య చేతుల మీదుగా పారిశుధ్య కార్మికులకు అంద జేశారు.అనంతరంధర్మపురి పట్టణములో ర్యాలీ నిర్వహిం చారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్,కౌన్సిలర్స్ , వేముల నాగలక్ష్మి, అయ్యోరి వేణుగోపాల్, సయ్యద్ యూనస్, సానిటరి ఇన్ స్పెక్టర్ గంగాధర్, మునిసిపల్ సిబ్బంది, వైద్యులు డాక్టర్.వివేక్, డాక్టర్.వినయ్, సిహెచ్ ఓ, శ్రీనివాస్, హెచ్.ఇ.ఓ, సతీష్ కుమార్, హెల్త్ సూపర్ వైజర్ లు వెంకటేష్, శ్రీనివాస్ లు, హెల్త్ అసిస్టెంట్ లు మహేంద్ర, భూమ్ లాల్, శోభన్ బాబు, ఏఎన్ఎంలు, రాణి, సరిత లు, ఆశా కార్యకర్త లు, యశోద,రమ్య, విజయలక్ష్మి, మంజుల, స్వాతి, విజయ, కవిత, కృష్ణ వేణి లు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ ప్రకాష్.

ఖానాపురం డిసెంబర్ 3 వుదయం ప్రతినిధి.మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నిడిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్ సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కార్యాలయ%శీ% రిజిస్టర్లను హాజరు పట్టికలను పరిశీలించారు. అలాగే ఆశా డే కార్యక్రమం ఆరోగ్య మహిళా కార్యక్రమల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలను ఉద్దేశించి డిప్యూటీ డిఎంహెచ్ఓ మాట్లాడాతూ ప్రతి మంగళవారం మహిళల కోసంప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించాలని తెలుపుతూ, సబ్ సెంటర్ పరిధిలోని ఆరోగ్య సమస్యలు ఉన్న మహిళలను గుర్తించి వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు చేయించి మందులు ఇవ్వాలని తెలుపుతూ, ఆశా కార్యకర్తలు లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ ప్రోగ్రామ్ను విజయవంతం చేయాలని ఉదయం 6 నుంచి 9 వరకు హౌస్ టు హౌస్ సర్వే చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్యాల అరుణ్ కుమార్, డాక్టర్ జ్యోతి, డాక్టర్ కల్పన, డాక్టర్ సునీత, డాక్టర్ రాకేష్, డాక్టర్ సతీష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య, సూపర్వైజర్స్ దామోదర్ రెడ్డి, దేవిక, నర్సింగ్ అధికారులు చిన్ని, సబిత,ఫార్మసిస్ట్ శ్రీనివాసచారి,ల్యాబ్ టెక్నీషియన్ వేణుగోపాల్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐపిఎస్ అధికారిని కలిసిన లెక్చలర్లు

మెదక్, (2024 డిసెంబర్ 03 వుదయం ప్రతినిధి : రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన పలువులు లెక్చరర్లు నూతన ఐపీఎస్ అధికారి ధీరజ్ రెడ్డిని మంగళవారం కలిశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గతంలో ప్రిన్సిపాల్ గా పనిచేసిన సత్యనారాయణ రెడ్డి కుమారుడు ఇటీవల సివిల్ సర్వీస్ లో ర్యాంకు సాధించి ఐపీఎస్ అధికారిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన రామాయంపేట పట్టణానికి వచ్చారు. మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలియజేశారు

గంజాయి అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపిన జిల్లా ఎస్పీ జానకి షర్మిల

తానే స్వయంగా రంగంలోకి దిగి గంజాయి సాగుపై కఠిన చర్యలు

జిల్లాను గంజాయి రహిత జిల్లాగా నిర్మించాలని కంకణం కట్టుకున్న జిల్లా ఎస్పీ

నిర్మల్, డిసెంబర్ 3 (వుదయం ప్రతినిధి) నిర్మల్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు జిల్లా ఎస్పీ జానకి షర్మిల కంకణం కట్టుకున్నారు. ఈ దిశగా వారు తమ ప్రయత్నాన్ని ముమ్మరం చేశారు. స్వయంగా జిల్లా మొత్తం కలియ తిరుగుతూ ఎక్కడ గంజాయి సాగుచేసిన అక్కడికి వెళ్లి గంజాయి అక్రమ రవాణదారులపై ఉక్కు పాదం మోపుతున్నారు. సమాజ నూతన నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. గంజాయి సేవించే యువకులకు బంగారు భవిష్యత్తు ఉండదు అని యువతకు సలహాలు సూచనలు ఇస్తున్నారు. గంజాయిని వాడటం వల్ల కలిగే అనార్థాలను స్వయంగా వారి వివరించి వాటిని అరికట్టేందుకు తీవ్రమైన కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా నిర్మల్ జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై పూర్తిస్థాయిలో నిఘా పెట్టాలని, పోలీసు సిబ్బందిని ఆదేశాలు ఇస్తూ సలహాలు సూచనలు ఇస్తున్నారు. నిర్మల్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తయారు చేయడానికి కలిసి పోరాడుదాం అంటూ ఎస్పి జానకి షర్మిల పిలుపునిస్తున్నారు. మీరందరూ మారాలి ... నిర్మల్ నవ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు సహకరించాలి అంటూ జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.గంజాయిని నిర్మూలించే పనిలో భాగంగా వ్యవసాయ భూమిలో గంజాయి మొక్కలు పెంపకం చేస్తున్నట్లు విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ జానకి షర్మిల తానే స్వయంగా రంగంలోకి దిగి సుమారు 70 లక్షల రూపాయల విలువ చేసే గంజాయి మొక్కలను పట్టుకొని గంజాయి సాగు చేస్తున్న వారిని అరెస్టు చేశారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గ పరిధిలోని టకాడ ఇందల్, అల్లంపల్లి పరిసర ప్రాంతాల్లో ఉన్న బాబా నాయక్ తండ గ్రామ శివారులోని తన వ్యవసాయ భూమిలో పత్తి, కంది పంటలలో అంతర పంటగా గంజాయి మొక్కలను సాగు చేస్తున్న విషయాన్ని గుర్తించి ఎస్పీ స్వయంగా అక్కడికి వెళ్లగా నేరస్తుడు పారిపోతుంటే అతడిని పట్టుకొని అరెస్టు చేశారు. అదేవిధంగా కసావత్ సజన్ లాల్ , గోతి రవీందర్, కచ్. సంతోష్, భామానే సురేందర్, పీరియా ప్రతాప్ సింగ్ తదితరులు తమ తమ వ్యవసాయ భూములలో అంతర్ పంటగా గంజాయిని సాగు చేస్తుండగా జిల్లా ఎస్పీ జానకి వెలుగుల స్వయంగా అక్కడికి వెళ్లి వారిని అరెస్టు చేశారు. వాటి విలువ సుమారు పది లక్షలు ఉంటుందని తెలిపారు. వెంటనే గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ జానకి షర్మిల గ్రామస్తులకు గంజాయి అక్రమ సాగుపై అవగాహన కల్పించి,ఏలాంటి శిక్షలు ఉంటాయో వివరించి చెప్పారు. ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు రహస్యంగా గంజాయి లాంటి మత్తు పదార్థాల కోసం వచ్చిన, గ్రామ పరిసర ప్రాంతాల్లో పండిస్తున్న, విక్రయిస్తున్న తక్షణమే 8712659555,8712659599 ఫోన్ నంబర్లకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ప్రజలు పోలీసులు సమిష్టిగా కలిసి నిర్మల్ జిల్లా నుండి గంజాయి మహమ్మారిని తరిమికూడదామని పిలుపునిచ్చారు. జిల్లా పోలీసులు గంజాయి అక్రమ రవాణా నియంత్రణతో పాటు గంజాయి విక్రయిదారులు వినియోగదారులను ఉక్కుపాదంతో అణిచివేయాలని లక్ష్యంతో నిర్మల్ పోలీస్ అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు. సులభంగా డబ్బు సంపాదించాలని లక్ష్యంతో దేశ అభివృద్ధికి కీలకమైన యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మార్చేందుకు మత్తు పదార్థాల అక్రమ రవాణాకు పాల్పడితే సహించేది లేదని, అలాగే చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే పీడియా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దేశ భవిష్యత్తు అయిన యువతను గంజాయి మత్తుకు బానిసలుగా మారుస్తూ వారి కుటుంబాలను సమస్యల వలయంలోకి నెట్టివేయడంతో పాటు విద్యార్థిని విద్యార్థులను సైతం ఈ గంజాయి ఉచ్చుకు చిక్కుకొని వారి భవిష్యత్తు అంధకారం చేసుకోవడంతో పాటు వారి తల్లిదండ్రులు వారిపై పెట్టుకున్న ఆశలు చిద్రమవుతున్నాయని వివరించారు. నిర్మల్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ రాష్ట్ర వన్యప్రాణి సంరక్షణ బోర్డ్ సభ్యుడిగా వెడ్మ భోజ్జు పటేల్

ఖానాపూర్,డిసెంబర్ 3(వుదయం విలేఖరి) తెలంగాణ రాష్ట్ర వన్య ప్రాణి సంరక్షణ బోర్డులో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ కు చోటుదక్కింది.రాష్ట్ర ముఖ్యమంత్రి ఛైర్మెన్ గా, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ వైస్ ఛైర్మెన్ గా ఉన్న ఈ కమిటీలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ ను సభ్యుడిగా నియమిస్తూ ప్రభుత్వ%శీ% ఉత్తర్వులు జారిచేసింది.ఈ కమిటీలో మరో ముగ్గురు ఎమ్మెల్యే లను సభ్యులుగా నియమించారు.మూడు సంవత్సరాల పాటు ఈ కమిటీ కొనసాగుతుంది%జ%.వన్య ప్రాణి సంరక్షణకు ఈ బోర్డు ప్రభుత్వానికి సలహాలు ఇస్తూ ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేసే బాధ్యత కలిగి ఉంటుంది. కమిటీలో మరో ముగ్గురు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీతో పాటు మరో పన్నెండు మంది రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు కూడా సభ్యులుగా ఉంటారు.కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో ఉన్న ఖానాపూర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ కు ఈ కమిటీలో చోటు దక్కడంతో ఈ ప్రాంత సమస్యలు పరిష్కారమయ్యే అవకాశాలు ఉన్నాయి.వన్యప్రాణి సంరక్షణ బోర్డు సభ్యుడిగా ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ నియామకం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది.

దివ్యాంగులు నిరుత్సాహ పడొద్దు'

మెదక్, (2024 డిసెంబర్ 03 వుదయం ప్రతినిధి : రామాయంపేట మున్సిపాలిటీలో సహిత విద్యా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమం మంగళవారం రోజున నిర్వహించారు. ప్రతి మంగళవారం దివ్యాంగులకు నిర్వహించే ఫిజియోథెరపీ క్యాంప్ అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ శ్రీనివాస తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్టు డాక్టర్ నాగరాణి, ఐ ఈ ఆర్ సి కనకరాజు, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ నవాత్ ప్రమోద్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, నాగేశ్వరరావు, సంతోష్ ఆయా ప్రమీల, తల్లిదండ్రులు పాల్గొన్నారు.